


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 22-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 160 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రాష్ట్ర ఉద్యోగులకు తీపి కబురు

- 22.008 శాతం నుంచి 24.104 శాతానికి డీఏ పెంపు
- పోలవరం పనులకు నవయుగకు
- రూ.1244 కోట్లకు ఆమోద ముద్ర
- వివిధ శాఖలలో నియామకానికి చర్యలు
- ఏపీ మంత్రివర్గం కీలక నిర్ణయాలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో సుమారు మూడు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర ఉద్యోగులకు తీపి కబురు అందిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మంత్రి కాలువ శ్రీనివాసులు పలు విషయాలు మీడియాకు వెల్లడించారు.

**కేబినెట్ తీసుకున్న నిర్ణయాలు:**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం కింద డీఏను 22.008 శాతం నుంచి 24.104 శాతానికి పెంచారు. గ్రామ రెవిన్యూ సహాయకులకు ఇస్తున్న మొత్తానికి అదనంగా నెలకు రూ.300 చొప్పున తాత్కాలిక పెంపు చేస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్1న తీసుకొనే మార్చినెల జీతం నుంచి ఇది అందుబాటులోకి రానుంది.

పోలవరం ప్రాజెక్టులో కాంక్రీట్ పనులు చేపట్టేందుకు ముందుకొచ్చిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీకి రూ.1244.36 కోట్లు మంజూరుకు పరిపాలన అనుమతులు ఇస్తూ మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించి కూడా చర్చించారు. మార్చి 5న రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ ప్రసంగం, ఆ తర్వాత మార్చి 8న బడ్జెట్ ప్రవేశపెట్టాలని ఇదివరకే చంద్రబాబు ప్రకటించినప్పటికీ.. మంత్రివర్గం తరువాయి 2లో

## స్టార్టప్ రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతోంది

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం స్టార్టప్ రాష్ట్రంగా ఎదుగుతోందని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. హైటెక్స్‌లోని హెచ్ఐసీసీలో జరుగుతున్న ప్రపంచ ఐటీ కాంగ్రెస్ మూడో రోజు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సామాన్యునిపై ప్రభావం చూపించని సాంకేతికత వల్ల ఫలితం ఉండదు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలు అత్యంత ప్రధానమైనవి. ఆయా రంగాల్లో సవాళ్లను ఎదుర్కొనేందుకు సాంకేతికతను ఉపయోగిస్తున్నాం. రైతులకు ఉపయోగపడేలా సాంకేతికతను తీర్చిదిద్దాలి. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పంటలు పండించే సాంకేతికత వస్తోంది. రాష్ట్రంలో పాఠశాలల డిజిటలైజేషన్ ప్రారంభించాం. విద్యార్థులకు డిజిటల్ పరిజ్ఞానంతో విద్య అందిస్తున్నాం. ఆరోగ్య రంగంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాం. రాష్ట్రంలో నాణ్యమైన వైద్యులు అందుబాటులో ఉన్నారు. గ్రామాల్లోనూ నాణ్యమైన వైద్యం అందుతోంది. వైద్య రంగంలో టెలీ మెడిసిన్, ఐవోటీ ద్వారా సేవలతో దేశంలో ముందున్నాం. సరిహద్దుల్లో కాపలా కాస్తున్న సైనికులకు సాంకేతికత ఉపయోగపడాలి. పేదలకు సాంకేతికత ఉపయోగపడితే ఎన్నో మార్పులు వస్తాయి. టి-ఫైబర్ ద్వారా ఈ ఏడాది చివరి నాటికి అందరికీ బ్రాడ్‌బ్యాండ్ సదుపాయం అందిస్తాం. ఇళ్లు, సంస్థలకు బ్రాడ్‌బ్యాండ్ వల్ల విప్లవాత్మక మార్పులు వస్తాయి అని కేటీఆర్ అన్నారు.

## దేశాభివృద్ధికి యూపీ చోదక శక్తి



లక్నో : భారతదేశం అబివృద్ధి చెందడానికి ఉత్తర ప్రదేశ్ నాయకత్వం వహించగలదని, యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నవీన ఉత్తర ప్రదేశ్‌ను నిర్మిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజులపాటు జరిగే యూపీ పెట్టుబడిదారుల సమావేశాన్ని బుదవారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వనరులు ఉన్న ఈ రాష్ట్రం మన దేశానికి అభివృద్ధి చోదకంగా మారగలదని చెప్పారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రశంసించారు.

యోగి ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి పెట్టుబడిదారుల సమావేశమిది. రాష్ట్రంలో వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించేందుకు దీనిని ఏర్పాటు చేశారు.

## 'మక్కల్ నీతి మయ్యమ్'

- పార్టీ పేరు ప్రకటించిన కమల్ హాసన్
- ప్రజలకు ఎల్లప్పుడూ జవాబుదారీగా ఉంటా
- పార్టీ లోగో ఆవిష్కరణ



మధురై: తమిళనాడులో మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. గత కొంతకాలం నుంచి తలెత్తిన ఊహాగానాలకు తెరదించుతూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ తన పార్టీ పేరును ప్రకటించారు. మదురైలో బుధవారం సాయంత్రం నిర్వహించిన భారీ బహిరంగ సభలో పార్టీ పేరును 'మక్కల్ నీతి మయ్యమ్' (పీపుల్స్ జస్టిస్ పార్టీ) అని ప్రకటించగానే సభా ప్రాంగణం తరువాయి 2లో



## వైఎస్సార్ బీమా పేరుతో రైతన్నను ఆదుకుంటా

### 94వ రోజుకు చేరుకున్న ప్రజాసంకల్ప యాత్ర
### రైతన్నకు జగన్ మరో హామీ

ప్రకాశం: ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి రైతాంగానికి మరో హామీని ఇచ్చారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో పాదయాత్రను సాగిస్తున్న జగన్ మోహన్ రెడ్డి... రైతులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రైతుల నుంచి, రైతు సంఘాల నుంచి వచ్చిన పలు డిమాండ్ల పట్ల జగన్ స్పందించారు. రైతుల గురించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇది వరకూ ఇచ్చిన హామీలకు తోడూ.. జగన్ ఇప్పుడు మరో హామీనిచ్చారు. అర్ధరాత్రి, అపరాత్రుల వేళ పొలం దగ్గరకు వెళ్లే రైతులు ఏదైనా ప్రమాదాన్ని ఎదుర్కొంటే.. వారికి ఐదు లక్షల రూపాయల పరిహారాన్ని ప్రభుత్వం వైపు నుంచి ఇస్తామని జగన్ ప్రకటించారు. వైఎస్సార్ బీమా పేరుతో ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తామని జగన్ ప్రకటించారు. బుధవారంతో జగన్ పాదయాత్ర 94వ రోజుకు చేరుకుంది. ప్రకాశం జిల్లా కొండెపి నియోజకవర్గంలో జగన్ పాదయాత్ర ముగిసి.. కనిగిరి నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఇప్పటి వరకూ జగన్ సుమారు 1,270 కిలోమీటర్ల దూరాన్ని నడిచారు.

## ప్లీనరీకి అంతా సిద్ధం

### మార్చి 14గా తేదీ ఖరారు .. జేఎఫ్‌సీ పేరిట ప్రత్యక్ష రాజకీయాలు

ఒంగోలు: త్వరలోనే పార్టీ ప్లీనరీ సమావేశాలు నిర్వహించేందుకు జనసేన రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, వైసీపీ మధ్య కీలకంగా మారింది పవన్ కల్యాణ్ జనసేన పార్టీ. ఈ మధ్యకాలంలో ప్రత్యేకహోదా అంశం జనసేన పార్టీ మరింత ప్రచారం తీసుకొస్తోంది. ఎన్నికలకు కూడా సమయం దగ్గర పడుతుండటంతో పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు పవన్ కల్యాణ్. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలను ఒకేచోట కలుసుకునే సందర్భం తరువాయి 2లో







## జాతీయ రహదారులపై సోలార్ బ్లింకర్స్ ఏర్పాటు చేయాలి

### సీఐఐ సదస్సు దృష్ట్యా రహదారులు ముస్తాబుచేయాలి
### హైవేలపై జీబ్రా క్రాసింగ్‌లను, పెడస్టల్ మార్కింగ్‌లు వేయాలి
### ఎయిర్‌పోర్ట్ నుండి మద్దిలపాలెం వరకూ రహదారులపై రేడియం మార్కర్లను ఏర్పాటు చేయాలి
### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: ఈ నెల 24 నుండి 26 వరకు భాగస్వామ్య సదస్సు నిర్వహించనున్న దృష్ట్యా రహదారులన్నీ సుందరంగా, ట్రాఫిక్ సమస్యలు లేకుండా వుండేలా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులక ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన పలు అంశాలపై కలెక్టర్ సూచనలు చేశారు. జాతీయ రహదారులపై సోలార్ బ్లింకర్స్‌ను ఏర్పాటు చేయాలని జాతీయ రహదారుల సంస్థకు సూచించారు. 23లోగా హైవేలపై జీబ్రా క్రాసింగ్‌లను, పెడస్టల్ మార్కింగ్‌లను పూర్తి చేయాలని, ఎయిర్‌పోర్ట్ నుండి మద్దిలపాలెం వరకూ రహదారులపై సెంటర్ డివైడర్లను స్పష్టంగా కనపడేలా రేడియం మార్కర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా జికె వీధి నుండి సీలేరు తరువాయి 2లో

# ఘనంగా ఫేర్‌వెల్



మాట్లాడుతున్న మన్యపురట్ల సర్పంచ్ వనిమిన సూర్యారావు

నాతవరం : నాతవరం మండలం మన్యపురట్ల జెడ్‌పిహెచ్ పాఠశాలలో ఫేర్‌వెల్‌డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గన్న మన్యపురట్ల గ్రామ సర్పంచ్ వనిమిన సూర్యారావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను, పెద్దలను గౌరవిస్తే క్రమశిక్షణ కలిగిన విద్య వస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెట్రిక్ అనంతరం ఉపకార వేతనాలు

విజయనగరం: జిల్లాలో ఉన్న ఆర్థికంగా వెనుకబడిన కాపు, బలిజి,ఒంటరి తెలగ కులాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులకు ఈ ఏడాది మెట్రిక్ అనంతర ఉపకారవేతనాలు మంజూరుచేస్తున్నామని జిల్లా బి.సి.సంక్షేమశాఖ అధికారి కె.కౌలారి తెలిపారు. సంబంధిత కళాశాలల ప్రిన్సిపల్ విద్యార్థినివిద్యార్థుల బ్యాంకు ఎకౌంటులకు ఈ ఉపకావేతనాలు జమచేసేందుకు జ్ఞానభూమి వెబ్‌లో విద్యార్థుల వివరాలను లాగిన్ చేయాలని ఆదేశించారు. గ్రూప్ ఒన్‌లో ఇంజనీరింగ్, మెడిసన్, ఎం.బి.ఏ, ఎం.సి.ఏ,సి.పిఎల్ విద్యార్థులకు నెలకు 429 రూపాయలు, గ్రూప్ టూలో పిజి, ఎంఫిల్, సిఏ,ఐసిడబ్ల్యు,పాలిటెక్నిక్, జిఎన్‌ఎం,లకు నెలకు 240రూపాయలు, గ్రూప్-3లో డిగ్రి, ఇంటర్, ఐటి.ఐ, వృత్తి విద్య కోర్సులకు నెలకు182 రూపాయలు వస్తాయని తెలిపారు.

## అనుమతుల్లేని బయో మందులు వాడితే
# కఠిన చర్యలు
### ఏఓ బి. మీన



రావులపాలెం : అనుమతుల్లేని బయో మందులను రైతులకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అగ్రికల్చరల్ అధికారిణి బి. మీన అన్నారు. బుధవారం వ్యవసాయ శాఖ కమీషనర్ కార్యాలయాదేశాల మేరకు మండలంలోని ఎరువులు, పురుగుమందుల షాపులను ఆకస్మిక తనఖీ చేసారు. తనిఖీల్లో భాగంగా లక్ష్మీపోలవరం, ఈతకోట, రావులపాడు, పొడగట్లపల్లి, రావులపాలెం గ్రామాల్లో దుకాణాలను పరిశీలించారు. వ్యవసాయ కమీషనర్ కార్యాలయం వారి అనుమతి పొందిన తయారీ కంపెనీల నుండి మాత్రమే ఎకనాల్జెమెంట్ ఉన్న బయో మందులను రైతులకు అమ్మాలని సూచించారు. అనుమతి పొందిన 60 కంపెనీల ప్రొడక్ట్స్‌ను కొనుగోలు చేసి రైతులకు విక్రయించాలన్నారు. ఈ సందర్భముగా బయో మందుల శాంపిల్స్ సేకరించి పురుగుమందుల పరీక్షా కేంద్రానికి పంపినట్లు ఆమె తెలిపారు. రైతులనుండి ఏవిధమైన ఫిర్యాదులు అందితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలుచేసిన మందులు నకిలీవి అని భావిస్తే తమకు సమాచారమివ్వాలని రైతులకు సూచించారు.

## 10/10 మార్కులు తెచ్చుకొని గ్రామానికి పేరు తేవాలి



నర్సీపట్నం : 10వ తరగతి విద్యార్థులందరూ 10/10 మార్కులు తెచ్చుకొని గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని వేములపూడి పంచాయతీ సర్పంచ్ బోళెం కుమారిలక్ష్మి అన్నారు. బుధవారం వేములపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య పుష్కలంగా అందజేస్తున్నారన్నారు. తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలపై గౌరవంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి చదలవాడ సువర్ణలత, మాజీ సర్పంచ్ బోళెం నర్సింహమూర్తి, ప్రధానో పాధ్యాయులు ఎస్.మోహన రావు, సిఆర్‌పి వెంకట్రావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బస్సు బోల్తా




### 24 మందికి గాయాలు

విశాఖ క్రైం: కొద్ది సేపట్లో గమ్యస్థానానికి చేరుకుంటామనుకున్న ప్రయాణికులు అనుకోని ఘటనతో 24 మంది గాయాలపాలయ్యారు .50 మందితో వెంకట రమణ ట్రావెల్స్‌కు చెందిన సెమీ లగ్జరీ బస్సు విజయవాడ నుంచి విజయనగరం వైపు వస్తుండగా ఎన్‌ఏడీ వద్ద ఘోర ప్రమాదానికి లోనైంది. బస్సు ఎన్‌ఏడీ జంక్షన్ వద్దకు వచ్చేసరికి పోర్ట్ ట్రస్ట్ నుండి వేగంగా వస్తున్న టిప్పర్ ట్రావెల్ బస్సును ఢీకొనడంతో బస్సు పల్టీలు కొట్టింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 50 మందిలో 25 మందికి తీవ్ర గాయాలయ్యాయి.

నైట్ బీట్‌లో ఉన్న పోలీసు సిబ్బంది వెంటనే స్పందించి బస్సు అద్దాలు పగలగొట్టి అందులో ఉన్న ప్రయాణికులను బయటికి తీశారు. 25 మందికి గాయాలు కావడంతో కెజిహెచ్‌కి తరలిచారు. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని ఘటనా స్థలానికి వచ్చిన ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్ తెలిపారు. ప్రమాదం తెల్లవారు జామున నాలుగు గంటలకి జరిగినప్పటికీ పోలీసులు ఉన్నతాధికారులు వేగంగా స్పందించడంతో ఎన్‌ఏడీ వద్ద ఎటువంటి ట్రాఫిక్ సమస్య లేకుండా రెండు క్రేన్లతో బస్సును రోడ్డుకి అడ్డంగా లేకుండా పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

క్షతగాత్రులను కెజిహెచ్ వద్ద నగర పోలీస్ కమిషనర్ యోగానంద్ పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి తెలిపారు.



## లారీ క్రింద పడి వ్యక్తి మృతి

రావులపాలెం : మండల పరిధి గోపాలపురంలో లారీ అదుపుతప్పి క్లీనర్ మృతి చెందిన సంఘటనలో వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, కొత్తూరు గ్రామానికి చెందిన చిక్కాల నాగరాజు, చిక్కాల ఆంజనేయులు ఇటుక కొనుగోలు నిమిత్తం మంగళవారం రాత్రి గోపాలపురం బట్టీ వద్దకు లోడుచేయు నిమిత్తం వెళ్ళుచుండగా లారీ ర్యాంపు ఎక్కే సమయంలో ఇంజనునుండి సౌండ్లు వస్తుండడంతో లారీని ఆపుచేసి చెక్ చేస్తుండగా ఒక్కసారిగా హేండ్ బ్రేక్ ఫెయిల్ అయి లారీని చెక్‌చేస్తున్న ఆంజనేయులు చాతీపై ఎక్కడంతో అక్కడికక్కడే మృతిచెందాడని ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా 11వ వార్షికోత్సవం

రావులపాలెం : ముసలి రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్రస్వామి, షిర్డి సాయి బాబా వార్ల 11 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సంకల్పం, విశ్వక్సేనపూజ, అభిషేకములు, లక్ష తులసి పూజ, కుంకుమార్చన, హెూమములు ఆలయ అర్చకులు పాణంగిపల్లి జనార్ధన కేశవమూర్తి, విష్ణుభట్ల మురళీకృష్ణ, సుదర్శనం నరసింహాచార్యుల బ్రహ్మత్వంలో శాస్త్రోక్తముగా ఆలయ సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు. ఈ పూజలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, చిన్నకెవి, మల్లిడి కోటేశ్వరరెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, గొలుగూరి అబ్బులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సాంకేతిక మార్పురోజుల్లోను బాల్యవివాహాలు అనర్థం

### విమ్స్ ఆసుపత్రి ఆర్‌ఎంఓ డా.ధవళ భాస్కరరావు



విశాఖపట్నం: ప్రస్తుతం దేశం సాంకేతికంగా ప్రపంచదేశాలు సైతం ఊహించనంత మార్పు చెందుతున్న ప్రస్తుత తరుణంలో అటు దేశంతో పాటు, ఇటు స్మార్ట్‌సిటీగా రూపాంతరం చెందుతున్న విశాఖనగరంలో పదోతరగతి పరీక్షలు అయిన వెంటనే ప్రతీ ఏటా బాల్య వివాహాలు సంఖ్య పెరుగుతూ వస్తుండడం బాలల భవిష్యత్తుకే ఓ పెద్ద సవాల్ వంటిదని విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీ (విమ్స్) ఆసుపత్రి ఆర్‌ఎంఓ డాక్టర్ ధవళ భాస్కరరావు అన్నారు. బుధవారం చంద్రంపాలెం(మధురవాడ) జిల్లా పరిషత్ హైస్కూల్‌లో, ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జోన్-1 కమిటీ అధ్యక్షుడు బొడ్డేపల్లి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ విద్యాసంవత్సరం పదవతరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినుల కోసం 'బాల్య వివాహాలు వద్దు - ఉన్నత చదువులే ముద్దు' పేరిట వైద్యులు, మానసిక నిపుణులు, వ్యక్తిత్వ వికాస నిపుణులతో అవగాహన సదస్సు జరిగింది.

ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న డా.ధవళ భాస్కరావు, పిల్లల మానసికతత్వవేత్త కె.జగ్గారావు, ఆంధ్రప్రదేశ్ సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాంలు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సు నుద్దేశించి డా.ధవళ భాస్కరరావు మాట్లాడుతూ ఈ బాల్య వివాహాలు జరగడానికి, బాల్య వివాహాల చట్టంపై అవగాహన లేకపోవడం, చిన్నవయసులోనే వివాహాలు జరిపించి ఎవరూ ఊహించని వ్యాధులకు గురౌతున్నా రన్నారు.

ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం మాట్లా డుతూ బాల్య వివాహాలు జరుగుతున్న విషయాలు తమ దృష్టికి వచ్చిన వెంటనే తాము మిగతా సంబంధిత శాఖలను సమన్వయపరిచి ఆయా బాల్య వివాహాలు శతవాతం వరకు ఆపి జిల్లాలో బాలల పక్షపాతి ఫోరంగా నిలుస్తామన్నారు.

ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జోన్ వన్ అధ్యక్షుడు బొడ్డేపల్లి సురేష్ మాట్లాడుతూ చినగదిలి, మధురవాడ, ఆనందపురం, తగరపువలస, భీమిలిలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే, ఎవరైతే ఆ వివరాలు తెలియజేస్తారో వారి వివరాలు గోప్యంగా వుంచడమే కాకుండా, ఆ బాల్య వివాహాల ప్రోత్సాహకులైన వ్యక్తులను, సంబంధిత రాజకీయ పార్టీల నాయకులపై బాల్య వివాహ చట్టం అనుసరించి కేసులు పెట్టేందుకు తమ ఫోరం వెనుకడుగు వేసేది లేదన్నారు. బాల్య వివాహాలు ఆపి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు డా.డి.సంతోష్‌కుమార్, జోనల్ కో- ఆర్డినేటర్స్ సిహెచ్‌వై.నాయుడు, కె.నారాయణ రావు, బి.రామా రావు, బి.హేమసుందర్ ప్రధానోపాధ్యాయులు వి.రాజేశ్వరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## రాష్ట్ర ఉద్యోగులకు తీపి కబురు

చర్చించి దీనిపై ఓ స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. అవినీతి నిరోధక శాఖలో 350 పోస్టులు, గన్నవరం కోర్టులో 25 పోస్టుల మంజూరుకు మంత్రివర్గం పచ్చజెండా వూపింది. వివిధ సంస్థలకు భూకేటాయింపులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు.

విశాఖ, తిరుపతిలో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తీర్మానించింది. ఇందుకోసం విశాఖలో 2.7 ఎకరాలు, తిరుపతి అన్నమయ్య సర్కిల్‌లో 3.37 ఎకరాలను 33 ఏళ్లపాటు ఎస్‌పీఐ సినిమాస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు లీజ్‌కు అనుమతి ఇస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్లలో 23 వేల చ. అ. విస్తీర్ణంలో కన్వెన్షన్ సెంటర్, 80 వేల చ. అడుగుల విస్తీర్ణంలో ఫుడ్ కోర్టులు, వాణిజ్య సముదాయం ఏర్పాటు చేస్తారు. 6 మల్టీ ఫ్లెక్స్ స్క్రీన్లతో ఐమ్యాక్స్ థియెటర్, 3 స్టార్ల హోటల్ నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టులో వారు ప్రతిపాదించిన రూముల కంటే ఎక్కువ సంఖ్యలో రూములను నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు.

వీటి నిర్మాణాలకు అయ్యే ఖర్చులను ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ భరించి పర్యాటక ప్రాజెక్టుగా దీన్ని నిర్వహిస్తుంది. వీటితో పాటు 42 నాన్ అమృత్ పట్టణాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి మండలి తీర్మానించింది. ఎక్స్‌టెర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టుల క్రింద ఏసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టుమెంట్ బ్యాంక్ చేపట్టిన అన్ని ప్రాజెక్టులకు పబ్లిక్ హెల్త్ మెడికల్ ఇంజనీరింగ్ విభాగాన్ని సింగిల్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా నియమిస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది.

## ప్లీనరీకి అంతా సిద్ధం

రాలేదు. ప్లీనరీ పేరిట అందరినీ ఒకే వేదిక మీదకు తీసుకువస్తారు. జేఎఫ్‌సీ పేరిట ప్రత్యక్ష రాజకీయాల్లో కీలకంగా మారిన పవన్ కళ్యాణ్ రెండు రాష్ట్రాల్లో పోటీ చేసే అవకాశం ఉండటంతో కార్యకర్తలను కలుసుకోవడం అనివార్యంగా మారింది.

వచ్చే ఎన్నికల్లో అనంతపురం జిల్లా నుంచి పోటీ చేస్తానని ప్రకటించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్.. పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడంతోపాటు సభ్యత్వాలను వేగవంతం చేశారు. దీంతోపాటు తెలుగు రాష్ట్రాల్లో చలోరే చలోరే చల్ పేరుతో రాజకీయ యాత్రనూ నిర్వహించి కార్యకర్తల్లో ఊపు తెచ్చారు. ఈ నేపథ్యంలోనే ప్లీనరీ సమావేశాలను కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు నిర్ణయించారని సమాచారం. మార్చి 14 నాటికి పార్టీ ప్రారంభమై 4 ఏళ్లు అవుతుండటంతో అదే రోజున ప్లీనరీ నిర్వహించడం సరైన నిర్ణయమని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

జనసేన పార్టీ ఏర్పాటై నాలుగేళ్లు అవుతున్నా ఇప్పటివరకు ప్లీనరీ సమావేశాలు నిర్వహించలేదు. దీంతో పార్టీ సిద్ధాంతాలను జనంలోకి తీసుకువెళ్లడానికి పార్టీ ఆవిర్భవించిన మార్చి 14నే ప్లీనరీ సమావేశాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్వహించేందుకు నిర్ణయించారు. గుంటూరు ఆచార్య రంగా యూనివర్సిటీ గ్రౌండ్స్‌ను ఈ సమావేశం కోసం పరిశీలిస్తున్నారు. ఇన్నాళ్లు వన్ మ్యాన్ షో గానే ఉన్న జనసేన పార్టీలో మరికొందరిని కీలకం చేసి పార్టీ అధికార ప్రతినిధులుగా ప్రజలకు పరిచయం చేసేందుకు పవన్ కల్యాణ్ ప్లీనరీని వేదికగా చేయనున్నారు.

## జాతీయ రహదారులపై సోలార్ బ్లింకర్స్ ఏర్పాటు చేయాలి

వరకు 70 కిలో మీటర్ల రహదారి మంజూరైందని, అనకాపల్లి నుండి ఆనందపురం వరకు ప్యాచ్ వర్క్‌లను, కల్వర్ట్‌లకు వైట్ వాష్ తదితర పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర రావు మాట్లాడుతూ అధికారులు ఎక్కడ ఏయే పనులు పూర్తి చేశారో స్పష్టత లేదని అన్నారు. సమావేశంలో రవాణా శాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వర్లు మట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై దాడులు ముమ్మరం చేస్తూ రహదారి ప్రమాదాలను 19.70 శాతానికి తగ్గించామని వివరించారు. జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు త్వరిత గతిన పూర్తి చేస్తున్నామని, గాజువాక నుండి కూర్మన్నపాలెం వరకు ఏప్రిల్ తర్వాత 3వ మార్గం వేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు సూపరింటెండెంట్ జి. శ్రీకాంత్, ట్రాఫిక్ ఏసీపీలు, ప్రభాకర్, పి.వి. కృష్ణ వర్మ, జీవీఎంసీ ఎస్.ఈ. వినయ్ కుమార్, విమ్స్ డైరెక్టర్ సత్య వరప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## 'మక్కల్ నీతి మయ్యమ్'

మార్మోగిపోయింది. పార్టీ పేరు ప్రకటించిన అనంతరం కమల్ పార్టీ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హాజరయ్యారు. భారీ బహిరంగసభకు వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపిన అనంతరం కమల్ తన పార్టీ పేరు ప్రకటించారు. అనంతరం కమల్ మాట్లాడుతూ.. 'నేను మీలోంచి వచ్చిన వ్యక్తిని. తలైవాను మాత్రం కాదు. ఒక్కరోజు ఆట కోసం రాజకీయాల్లోకి రాలేదు. నాయకుడిగా భావించడం లేదు. సామాన్య జనంలో నుంచి పుట్టుకొచ్చిన ఒకడిని. ప్రజా సేవకుడిగా కొనసాగాలని భావిస్తున్నాను. ప్రజలకు ఎల్లప్పుడూ జవాబుదారీగా ఉంటానని' అన్నారు. కొత్తగా స్థాపించిన మక్కల్ నీతి మయ్యం మీ పార్టీ. ఎప్పటినుంచో మనం కోరుకుంటున్న మార్పును తెచ్చేందుకు ఇది ఆవిర్భవించింది. మీకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. మీ సూచనలు, సలహాలు ఇవ్వండంటూ పార్టీ ఏర్పాటుపై కమల్ తొలి ట్వీట్ చేశారు. అంతకుముందు కమల్ బుధవారం రామేశ్వరంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కుటుంబ సభ్యులను కలుసుకుని అక్కడి కలాం సమాధి వద్ద అంజలి ఘటించారు. పార్టీ ఏర్పాట్ల సన్నాహాల్లో భాగంగా ఇటీవల పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, కేరళ సీఎం విజయన్‌లను, డీఎంకే నేతలు కరుణానిధి, స్టాలిన్‌లతోపాటు రజనీకాంత్, విజయ్‌కాంత్‌లను కమల్ కలుసుకున్న విషయం తెలిసిందే.

## దళితుల సంక్షేమమం కోసమే దళితతేజం తెలుగుదేశం



సింథియా: తెలుగుదేశం ప్రభుత్వం దళితులు సంక్షేమంకోసమే దళితతేజం తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.గణబాబు తెలిపారు. బుధవారం జీవీయంసీ 45వ వార్డులో దళితతేజం తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గణబాబు పాల్గొని మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం తెదేపా పాటు పడుతుందన్నారు. తెదేపా ప్రభుత్వంలోనే దళితుల సంక్షేమమం అభివృద్ధి అని అన్నారు. దళితుల అభివృద్ధికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయం, చంద్రన్న ఆచరణ అంటూ దళితతేజం తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా దళిత వాడలో తిరుగుతూ దళితుల సమస్యలను తెలుసుకుంటున్నామని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం చంద్రన్న భీమా బాండ్లును పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విజయకుమార్, వార్డు తెదేపా అధ్యక్షులు పిల్లా అచ్చారావు, దళిత నాయకులు కొట్నాల రాము, తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక హోదా ప్రయోజనాల సాధనే అజెండా

కర్నూలు : రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రయోజనాల సాధనే అజెండాగా పనిచేయాలని తెదేపా జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెదేపా నాయకులకు సూచించారు. ఆయన వివిధ జిల్లాల నాయకు లతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లా డారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

VIZAG ...ahead

'e' Procurement Tender Notice No.54/2017-18/SE(W)/EE-IVB/DB, Dt:21-02-2018

| | | | |
|---|---|---|---|
| 01. | Number of Works | : 34 Nos | |
| 02. | Value of Works (ECV) | : Rs.498.46 Lakhs | |
| 03. | Down Loading Starting Date | : 22-02-2018 @ | 5.00 PM |
| 04. | Down Loading Ending Date | : 09-03-2018 @ | 3.00 PM |
| 05. | Last date of Bid submission | : 09-03-2018 @ | 3.30 PM |
| 06. | Date of Opening of Tender | : 09-03-2018 @ | 4.00 PM |

Note:For any other details required in respect of above tender notice, please contact EE-IV(B) before applying for tender schedules and visit vsp @ www.apeprocurement.gov.in.

EE-IVB

స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ

ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి

# టీడీపీ, బీజేపీ దొందూదొందే

## ఉభయ పార్టీలు ప్రజలను మోసం చేశాయి

## ప్రత్యేక హోదా రాహుల్ ద్వారానే సాధ్యం

## పీసీసీ నగర ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు



విశాఖపట్నం: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఏపీ ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో పీసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసనల కార్యక్రమంలో భాగంగా నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 27న కాంగ్రెస్ నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పీసీసీ నగర ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షులు బెహరా భాస్కరరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ విభజన సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్రత్యేక హోదా హామీకి కట్టుబడి ఉందని అన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కేంద్రంలో బీజేపీకి, రాష్టంలో టీడీపీకి పట్టంకడితే నేడు ఆ పార్టీలు ఈ రాష్ట్రానికి ఏమీ చేయనప్పటికీ ఒకరిపై ఒకరు విమర్శించుకునే స్థాయికి దిగజారిపోయారని విమర్శించారు. బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపు జరపకుండా ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని విమర్శించారు. దేశానికి సురక్షిత పాలన రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాహుల్ సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ఇస్తుందని అన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల వివరాలను ప్రజలకు సభాముఖంగా వెల్లడించారు. 27న నగర పాలక సంస్థ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం, మార్చి 2న మద్దిలపాలెం కూడలి జాతీయ రహదారి దిగ్బంధం, 6, 7, 8 తేదీల్లో ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమాలలో ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, వుడా మాజీ చైర్మన్ పీఎస్ఎన్ రాజు, లీగల్ సెల్ నాయకులు వజ్జిపర్తి శ్రీనివాసరావు, అఖిల భారత యువజన కాంగ్రెస్ ఎన్నికల అధికారి వేగి వెంకటేష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్ రామారావు, కాంగ్రెస్ నాయకులు ఎం సత్యనారాయణరాజు, బీసీ సెల్ చైర్మన్ కొణతాల శ్రీనివాస్, పీసీసీ మత్స్యకార చైర్మన్ కంటుమచ్చు తాతారావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంపర సత్తిబాబు, సేవాదళ్ చైర్మన్ పెంటపల్లి సత్యనారాయణ, గాజువాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉరుకూటి అప్పలనాయడు, లింగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలో పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

విశాఖపట్నంః రాష్ట్ర ప్రభుత్వం వరుసగా మూడోసారి అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు విశాఖలో ఈ నెల 24 నుండి 26 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నది. ఈ పెట్టుబడుల సదస్సు ఒక గారడీలా, ప్రహసనంగా వుందని సిపిఐ (ఎం) నగర కార్యదర్శి డా॥బి.గంగారావు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి అత్యధిక రాయితీలు పొందడానికి, బేరసారాలకు ఈ సదస్సులు వేదికగా మారుతున్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధివుంటే సదస్సులో జరిగిన ఒప్పందాలు, పెట్టుబడులు రాక, ఉపాధి కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ లబ్ధిపొందాలన్న దురుద్దేశం ప్రభుత్వంలో కన్పిస్తోందన్నారు. ఇప్పటి వరకు జరిగిన సదస్సులలో ఏఏ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారో ఏ జిల్లాలో ఎంత పెట్టుబడితో కంపెనీ ఉత్పత్తి ప్రారంభించి, ఎంతమందికి ఏ తరహా ఉద్యోగాలు కల్పించిందో శ్వేతపత్రం విడుదల చేయాలని జిల్లా కార్యదర్శి కె.లోకనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిసిఐని పూర్తిగా అమ్మాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో పది శాతం వాటాలు అమ్మకానికి పెట్టాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. విశాఖ రైల్వేస్టేషన్ 45 ఏళ్ళకు ప్రైవేటీకరించారు. హెచ్‌పిసిఎల్‌లోని రూ.37వేల కోట్లను ఓఎన్‌జిసికి అమ్మకానికి పెట్టింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వరంగ పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం పరిరక్షించేందుకు చర్యలు చేపట్టకుండా బిజెపికి సహకరిస్తూ, మరోవైపు పెట్టుబడులు నాటకం ఆడుతున్నదని ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నారు. కార్పొరేట్ శక్తుల లాభాల కోసం విశాఖ కొండలను, సముద్రతీరాన్ని దారధత్తం చేస్తుంది. పెట్టుబడుల సదస్సుల వల్ల ఉత్తరాంధ్రకి మేలుకన్నా 'కీడే' ఎక్కువ జరుగుతున్నదని, ప్రజలకు వాస్తవాలు చెప్పేందుకు సీపీఐ(ఎం) నడుంకట్టిందని ఈ ఉద్యమంలో ప్రజలు పోరాటం సాగించాలని వారు హెచ్చరిస్తున్నారు.

# బోయలను ఎస్టీలో చేర్చవద్దు




అనంతగిరిః బోయలను ఎస్టీలో చేర్చవదని గిరిజన సంఘం నాయకులు నాగులు సింగులు డిమాండ్ చేశారు. బుధవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో కాశీపట్నం సంతలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో నాగులు మాట్లాడుతూ బోయలను ఎస్టీలో చేర్చాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజలు, మేధావులు, యువకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అందరూ ఈ కార్యక్రమానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు చిలకలగెడ, పెద్ద బిడ్డ పంచాయతీ సర్పంచులు పాల్గొన్ని సంతకాలు చేశారు. ఈకార్యక్రమంలో కృష్ణ, మొసియ, తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాషలో సంభాషించాలి

## రెక్టార్ ఆచార్య కె.గాయత్రి దేవి



ఆంధ్రాయూనివర్సిటీ : మాతృభాషలో సంభాషించడం వలన మాతృభాష పరిరక్షణ సాధ్యపడుతుందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.గాయత్రి దేవి అన్నారు. బుధవారం ఉదయం ఏయూ తెలుగు విభాగంలో విశాఖ సాహితి, ఏయూ తెలుగు శాఖ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ యువతరం భాషా పరిరక్షణ బాధ్యతలను స్వీకరించాలన్నారు. తద్వారా భవిష్యత్ తరాలకు తెలుగును అందించడం సాధ్యపడుతుందన్నారు. తెలుగు శాఖాధిపతి ఎం.జయదేవ్ మాట్లాడుతూ విద్యావంతులు తెలుగులోనే మాట్లాడాలన్నారు. విద్యావంతులు తెలుగులో మాట్లాడకపోవడ వలనే భాష అంతరించే ప్రమాదాన్ని ఎదుర్కొంటోందన్నారు. పాఠశాలలో ప్రధమ భాషగా తెలుగును బోధించాలని సూచించారు. శ్రీకృష్ణదేవరాయలు రచించిన ఆముక్తమాల్యదలో అనేక సామాజిక అంశాలు దర్శనమిస్తాయన్నారు. ఫార్మశీ కళాశాల విశ్రాంత ఆచార్యులు విశ్వేస్వర రావు మాట్లాడుతూ పరభాషలను నెత్తిన పెట్టుకుంటూ మాతృభాషపై చిన్నచూపు చూడటం తగదన్నారు. ఆంగ్ల భాష వ్యామోహం ఎంతమాత్రం సరికాదన్నారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో తెలుగు నేర్పితే నష్టమేమినటి ప్రశ్నించారు. విశ్రాంత గణిత ఆచార్యులు పి.వి క్రిష్ణయ్య శ్రీకృష్ణ దేవరాయలు, మాతృభాషలపై స్వయంగ రచించిన పలు పద్యాలను వినిపించారు. విశాఖ సాహితి అద్యక్షులు ఏయూ తెలుగు భాష విభాగం పూర్వ ఆచార్యులు కె.మలయ వాసిని మాట్లాడుతూ భాష పరిరక్షణ యువతతోనే సాధ్యపడుతుందన్నారు. తెలుగును పాలనా భాషగా చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గెడ్డ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## - జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : స్మార్ట్ వాటర్ డ్రెయిన్ (గెడ్డల) పనులు వేగవంతం చేయాలని జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. ఎం.వి.పి. కాలనీ ఎ.ఎస్.రాజా సర్కిల్ వద్ద గెడ్డ పనులను బుధవారం పరిశీలించి పలు సూచనలు చేశారు. నగరంలోని అన్ని గెడ్డలను ఆధునికీకరించడం ద్వారా వరద నీరు సక్రమ ప్రవాహానికి దోహదపడుతుందని అభిలషించారు. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు.

తొలుత పెదవాల్తేరు 17వ వార్డు కార్యాలయాన్ని సందర్శించి హాజరు పట్టీని పరిశీలించారు. అనంతరం శ్రామిక్‌నగర్‌లోని ఆదర్శ టాయిలెట్‌ను పరిశీలించారు. టాయిలెట్ల పరిసరాలను మరింత పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. టాయిలెట్ నిర్వహిస్తున్న కేర్ టేకర్‌ను అభినందించారు. ప్రాంగణంలోని బావిని పరిశీలించారు. నీరు లేక ఎండిపోవడం పట్ల వర్షాభావ పరిస్థితుల గురించి వివరించారు. ప్రాంగణంలో కంపోస్టింగ్ పిట్‌ను పరిశీలించారు. రెండు చోట్ల విద్యుత్ లైట్లను వేయడం ద్వారా చీకటి లేకుండా చూడాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావును ఆదేశించారు. ఖాళీ స్థలాన్ని పార్కు రూపొందించి, అవసరమైన చోట పెయింటింగ్ చేయించాలని ఇ.ఇ. వెంకటికి సూచించారు.

తదుపరి వెంకోజిపాలెం ప్రథమ ఆసుపత్రి వద్ద ఫ్రీ లెఫ్ట్ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. రెండు వారాల్లోగా విస్తరణ, సుందరీకరణ పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు.

అనంతరం ఆర్.కె.బీచ్, స్కల్పచర్ పార్కులను పరిశీలించి నిర్వహించవలసిన పనులను గురించి వివరించారు. ఓపెన్ జిమ్‌లను ఆర్.కె.బీచ్, స్కల్ప్చర్ పార్కులలో వ్యాయామం చేస్తున్నవారిని పరిశీలించారు. పూర్తి స్థాయిలో ఓపెన్ జిమ్‌లలో ప్రాక్టీస్ చేస్తున్న వారిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, మూడవ జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఎ.ఎం.ఓ.హెచ్‌లు డా॥ లక్ష్మి తులసి, డా॥ సుధాకర్, ఇ.ఇలు వెంకటి, గణేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

# డెస్క్‌టాప్ ఎటిఎం ప్రారంభం

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్




విశాఖపట్నం: మన జిల్లాలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్‌బ్యాంక్ ఖాతాదారులకు డ్వాక్రా గ్రూపు సంఘాలకు మంచి సేవలను అందిస్తోందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కంచరపాలెం రైతుబజార్ దరిలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో డెస్క్‌టాప్ ఎటిఎంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ ఆన్ లైన్ బ్యాంకింగ్‌కు అల వాటు పడాలని సూచిం చారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు స్వయం సహాయక సంఘాలకు యిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిర పడాలని, రుణాన్ని నిబంధనల ప్రకారం తిరిగి చెల్లించాలని సూచించారు. తదుపరి కలెక్టర్ రూ.5కోట్ల (రుణము) చెక్కును స్వయం సహా యక సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు చైర్మన్ నరసిరెడ్డి, రీజనల్ మేనేజర్ పి.సూర్య నారాయణ, యుసిడి ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాస్, పలువురు డ్వాక్రా గ్రూపు సంఘ మహిళలు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ శంకుస్థాపన

మండలంలో గల బొర్రా పంచాయతీ లోగల డెక్కాపురం గ్రామంలో కెనడా వారి స్వచ్ఛంద సేవాసంస్త ద్వారా 68లక్షల రుపాయలుతో మోడల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసితిరి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అథిదులుగా పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రవిశుభాష్ శెట్టి పాడేరు సబ్ కలెక్టురు జిల్లా పరిషత్ ఉపాద్యక్షుడు కొట్యాడ అప్పారావు , జన్ని అప్పారావు పాల్గొన్నారు వీరితోపాటు బొర్రా సర్పంచ్ దోనేరి సుందరమ్మ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్లైయింగ్ ఫ్లాగ్ బ్యానర్‌లో ఉరకలేసిన ఉత్సాహం



విజయనగరం: ఒక సృజన... ఒక ఉత్సాహం... ఒక ఔత్సాహికత.... దానికితోడు తపన... తాపత్రయం.. నిరంతర కృషి... సాధన.. ఇవన్నీ తోడైతే విజయం నీవెంటే ఉంటుంది. తనతోపాటు తనవారిని... ఉత్సాహవంతులని తయారు చేయాలన్న తలంపే కొందరిని దగ్గరకు చేరుస్తుంది. గత మూడేళ్ళుగా అదే పట్టుదలతో లఘు చిత్రాలను తీసి సోషల్‌మీడియా ద్వారా దగ్గరైన ఎం.నవీన్‌కుమార్, అఖిల్ ఖంవల్లి ఫ్లైయింగ్ ఫ్లాగ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అయిదు లఘుచిత్రాలను తీశారు. వారి సత్తా ఏమిటో చూపించారు. నిండా రెండుపదులు నిండని వీరి చిత్రాలు చాలా పరిపక్వతతోనే ఉంటాయి. ఇప్పుడు ప్రొడక్షన్ నెం.6 ప్రారంభించారు. నటులకు, సాంకేతిక వర్గానికి ముందు శిక్షణ ఇవ్వాలని జిల్లాలో మొదటిసారిగా వర్క్‌షాపు నిర్వహించారు. స్థానిక మున్నామైఖేల్ డాన్స్ అకాడమీలో ఈ వర్క్ షాపు నిర్వహించగా...విశేష స్పందన లభించింది. కథారచయిత్రి గీతారాణి, మాటల కూర్పు గౌతమ్ కుమార్, దినవహి జ్ఞానదీప్, ఛాయగ్రహకులు అశోకా దబ్బేరు, సంగీతకర్త వంశీకాంత్ రేఖన, వారివారి రంగాల్లో మెళుకువలు, అభినయానికి తగ్గ ప్రొఫైల్స్ ఎలా వుండాలో తెలిపారు. ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ హర్షవర్ధన్ నిర్మాణ వ్యయానికి చెందిన విషయాలు వివరించారు. ప్రొడక్షన్ 6. పాటల రచయిత ఎం.విజయభాస్కర్, గీతారాణి, సత్యలత సమర్పణలో కథనం, దర్శకత్వం బాధ్యతలు వహిస్తున్న ఎం.నవీన్‌కుమార్, అఖిల్ ఖంవల్లిలకు తమ సహకారాన్ని అందించగా... సుమారు 25 మంది ఈ వర్క్‌షాపులో పాల్గొన్నారు. లఘుచిత్రాల జోరు పెరుగుతున్న దశలో క్రైమ్, సస్పెన్స్‌తో కూడిన రెండు పార్ట్‌ల, 2 గంటల నిడివి గల ఇండిపెండెంట్ చిత్రాన్ని తీయటం సాహసమే అవుతుంది.

# మెరుగైన భావ ప్రసార నైపుణ్యాలు అవసరం

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




ఆంధ్రాయూనివర్సిటీ : మెరుగైన భావ ప్రసార నైపుణ్యాలను కలిగి ఉండాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ విభిన్న ప్రతిభావంతుల కేంద్రంలో నిర్వహిస్తున్న సాఫ్ట్‌స్కిల్స్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మాటతీరు వ్యక్తి సామర్థ్యాలను ప్రస్ఫుటం చేస్తుందన్నారు. మౌఖిక పరీక్షల్లో భావ నైపుణ్యాలు కీలకంగా నిలుస్తాయన్నారు. వర్సిటీలో ప్రస్తుతం ఆర్ట్స్, న్యాయ, కామర్స్ మేనేజ్‌మెంట్, దివ్యాంగ విద్యార్థులకు సాఫ్ట్‌స్కిల్స్‌లో ఏకకాలంలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. దివ్యాంగ విద్యార్థులు విద్యతో సమానంగా క్రీడల్లో ప్రతిభ చూపడం మంచి పరిణామమన్నారు. రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి మాట్లాడుతూ సాఫ్ట్‌స్కిల్స్ ఉపాధిని కల్పించడంతో పాటు, వ్యక్తిగత జీవితాన్ని మెరుగుపరచడానికి ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఇంటర్‌వ్యూస్కిల్స్, వ్యక్తి ప్రవర్తన, సంభాషించే విధానాలు వంటివి తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు.

కార్యక్రమంలో కేంద్రం సంచాలకులు ఆచార్య టి.సుబ్బారాయుడు, కన్వీనర్ ఆచార్య టి.భైరాగి రెడ్డి, డాక్టర్ సీతామాణిక్యం, సాఫ్ట్‌స్కిల్స్ ట్రైనర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ తదితరులు ప్రసంగించారు. అనంతరం శిక్షణ కార్యక్రమ వివరాలను అభిషేక్ వివరించారు. శిక్షణకు పలు మాడ్యూల్స్‌గా విభజించి ఐదు రోజులు బోధన చేయడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తిచేసిన ప్రతీ విద్యార్థి పలు నైపుణ్యాలను అందిపుచ్చుకునే విధంగా దీనిని రూపకల్పన చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దివ్యాంగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధి కోసమే చంద్రన్న ముందడుగు

నాతవరం : దళితులను అభివృద్ధి చేసేందుకే చంద్రన్న ముందడుగు అని పలువురు నాయకులు అన్నారు. జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు నేతల విజయ్‌కుమార్ అధ్యక్షతన నాతవరం మండలం పికెగూడెం, ఎస్‌బి.పట్నం గ్రామాల్లో చంద్రన్న ముందడుగు దళితతేజం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసి దేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, టీడీపీ పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, పారపల్లి కొండబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బంగారు సూరిబాబు, బడ్డు సత్తి బాబు, ఎస్‌బి.పట్నం సర్పంచ్ సీతారామ్మూర్తి, కార్య కర్తలు దళిత నాయకులు పాల్గొన్నారు.

# జల్లిపాలెంలో వైయస్సార్ విగ్రహం ఆవిష్కరణ



రోలుగుంట : మండలం బల్లిపాలెంలో బుధవారం వైయస్సార్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన మాడుగుల వైఎస్సార్ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ప్రతీ పేదవాడి గుండెల్లో వైయస్సార్ ఉంటారన్నారు. ఆయన లేని లోటు రాష్ట్రంలో స్పష్టంగా ఉందన్నారు. ఆయన లేని లోటు తీరాలంటే వైయస్.జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రి చేయాలన్నారు. జగన్ ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జ్ నాయకులు కల్యాణి, చోడవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణం ధర్మశ్రీ, మండల నాయకులు, మాజీ ఎంపిపి శెట్టి సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు మడ్డు అప్పలనాయుడు, మడ్డు సత్యనారాయణ, మామిడి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# 26 నుంచి దేవిపెద్దింటమ్మ జాతర

రోలుగుంట : మండలంలోని కుసర్లపూడి గ్రామంలో ఈ నెల 26 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు శ్రీదేవి పెద్దింటమ్మ అమ్మవారి జాతర జరగనున్నట్లు సర్పంచ్ గండి తాతాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవం సందర్భంగా 1, 2 తేదీల్లో జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాలకు చుట్టుపక్కల మండలాల నుంచి లక్షలాది మంది భక్తులు రానుండటంతో అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# తీరిన రహదారి కష్టాలు


సత్యసాయి మందిరం రహదారి

నర్సీపట్నం : పట్టణంలోని శారదానగర్‌లో ఎట్టకేలకు రహదారి కష్టాలు గట్టెక్కాయి. సిమెంట్ రోడ్లగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు తొలిగాయి.

ఈ ప్రాంతంలో కచ్చారోడ్లే ఉండగా ఎట్టకేలకు కొన్నింటికి ఇప్పుడు మోక్షం లభిస్తోంది. రూ.20లక్షలతో శ్రీసత్యసాయి మందిరం, వికాస్ స్కూల్ ప్రాంతం రహదారులను సిమెంట్ రోడ్డుగా నిర్మించారు. చర్చి రోడ్డును కూడా సిమెంట్ రహదారిగా తీర్చిదిద్దారు. మరికొన్ని రోడ్లను కూడా బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# 43 రోడ్లకు రూ.67 కోట్లు మంజూరు

కొయ్యూరు : పాడేరు డివిజన్‌లో 43 రోడ్లకు పిఎంజిఎస్‌వై పథకం కింద రూ.67 కోట్లు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ (ప్రాజెక్టు) కార్యనిర్వాహక ఇంజనీర్ జి.సుధాకర్ రెడ్డి తెలిపారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డివిజన్‌లో లెఫ్ట్‌వింగ్ ఎక్స్‌మిస్టులో 25 రోడ్లు మంజూరు కాగా, వాటిలో 14 రోడ్లకు టెండర్లు పిలుస్తున్నామన్నారు. అలాగే పోలీస్‌బ్లాక్స్‌లో ఏడు రోడ్లకు ఈ నెల 26న టెండరు పిలుస్తున్నామన్నారు. నూతన పరిజ్ఞానంతో ఎనిమిది రహదారులు టెర్రాజైమ్, మిగిలిన 15 రోడ్లు, సిమ్ స్టెబులైజేషన్ పరిజ్ఞానంతో నిర్మిస్తామన్నారు. గ్రావెల్‌లో సిమెంట్ కలిసి రోడ్లు నిర్మిస్తామన్నారు. అలాగే బూదరాళ్ల పెదవలస బిటి రోడ్డు నిర్మాణానికి రూ.7 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. పోలీస్‌బ్లాక్‌లో 77 ఆర్‌సిపిపిఎల్‌డబ్ల్యూఇ 13 రహదారులకు ప్రతిపాదనలు పంపామని, మార్చి నెలాఖరుకు ఇవి మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. ఏరియన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అండ్ ఇన్విస్టుమెంట్‌లో 72 బిటి రోడ్లకు ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు.వీటిలో మండలానికి సంబంధించి బాలారం ఆడాకుల, బంగారమ్మపేట, కొత్తపల్లి, కుసుకూరు-నల్లబల్లి, శరభన్నపాలెం సరమండ, నడింపాలెం ఎం.మాక వరం రోడ్లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఇ వి.సురేష్, జేఈ ఈశ్వరరావు ఉన్నారు.

# నేడు నవరత్నాల కమిటీ సభ్యులకు శిక్షణ

రావికమతం : వైసిపి నవరత్నాలు పథకాల కమిటీ సభ్యులకు ఈ నెల 22న శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు కంచిపాటి జగన్నాధరావు తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక తిరుమల ఫంక్షన్ హాలులో జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం ధర్మశ్రీ హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామం నుంచి బూత్ కమిటీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

# కన్నూరులో చంద్రన్న బీమా అందజేత



పరవాడ: పరవాడ మండలము కన్నూరు గ్రామంలో వల్లూరి ఈశ్వరావు(35), ఈనెల 9వతేదీన మృతి చెందారు. తక్షణమే దహన ఖర్చులు నిమిత్తము వారి భార్య వల్లూరి మల్లేశ్వరికు రూ.5వేలు అందజేసారు. మిగతా లక్షా తొంభై ఐదువేల రూపాయిలును బుధవారము వారి సతీమణి మల్లేశ్వరికు సర్పంచ్ మడక రాజులునాయుడు, ఎంపిటిసి గంట్లపైడిరాజు, గ్రామ కార్యదర్శి యస్.ప్రసన్నకుమార్ చేతుల మీదగా ఆమెకు అందజేశారు. అనంతరము అయన మాట్లాడుతూ చంద్రన్న బీమా -పేద ప్రజల పాలిట ధీమా అని అన్నారు. కావున ప్రజలందరూ చంద్రన్న బీమా పథకంలో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పద్మ, విఒఎ పూడి వరలక్ష్మి, బీమామిత్ర యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో నెలవారీ సమీక్షా సమావేశం



విశాఖపట్నం: జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్‌శర్మ తమ కార్యాలయంలో బుధవారం నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో నమోదవుతున్న ఎస్‌సి,ఎస్‌టి కేసులలో ఫిర్యాదుదారులకు ఇచ్చే ఎఫ్‌ఐఆర్ కాపీలతో పాటుగా ఫిర్యాదుదారుని బ్యాంకు పుస్తకం మొదటి పేజీని తీసుకుని దానిని వివరాలతో పాటుగా సోషల్ వెల్ఫేర్ ఆఫీసుకు తదుపరి చర్యలు నిమిత్తం అలాగే వారికి నష్టపరిహారం చెల్లించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ఆలస్యానికి ఆస్కారం లేకుండా విచారణ అధికారి బాధ్యత వహించాలని అన్నారు. అలాగే తీవ్రమైన నేరాలలో దర్యాప్తు చేసే అధికారులు ఉన్నతాధికారుల సలహాలతో పాటుగా టెక్నికల్ సపోర్టును పూర్తిగా తీసుకుని ఉన్నతమైన ప్రమాణాలతో కేసులు చేధించి, ముద్దాయిలకు కఠిన శిక్షలు పడే విధంగా పగడ్బందీగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు.

విశాఖపట్నంజిల్లా, కన్నూరుపాలెం, కశింకోట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసును తక్కువ నిడివిలో చాకచక్యంగా చేధించిన అనకాపల్లి పోలీసులు రామచంద్రరావు, బి.మధుసూదనరావు; అనకాపల్లి ఎపిజివిబి బ్యాంకు దోపిడీ కేసును చేధించిన అనకాపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.విద్యాసాగర్, ఎస్.సూర్యప్రకాశరావు, కోటేశ్వరరావు, ఫింగర్‌ప్రింట్ బ్యూరోలను రాష్ట్ర డిజిపి ఎబిసిడి, అవార్డులకు ఎంపిక చేసి నగదు రివార్డులను రాజధానిలో ఇవ్వడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని అన్ని ప్రతిష్టాత్మక కేసులలోను, విచారణాధికారులు కేసులను చేధించడంలో తమ పూర్తి నైపుణ్యాన్ని ప్రదర్శించి ఎబిసిడి అవార్డులను సాధించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పై అధికారులతో పాటుగా జి.శ్రీకాంత్, ఎన్‌జె.రాజ్‌కుమార్, అమిత్ బర్దార్, అనీల్ పులిపాటి, కె.ఆరీఫ్ హఫీజ్, కె.వెంకటరమణ, వై.వి.రమణ, ఆర్.శ్రీనివాస్, సిహెచ్.వివేకానంద, ఎల్.మోహనరావు, టి.సీతారామ్, జి.ప్రేమ కుమార్, రాఘవరావు, లీగల్ అడ్వయిజర్, జిల్లాలో పనిచేస్తున్న సిఐలు, ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

# 72వవార్డు సింహాచలనగర్‌లో కళ్యాణ మండపమునకు శంకుస్థాపన



సింహాచలం: 72 వ వార్డు పరిది సింహాచలనగర్‌లో (జంగాల కాలనీ)మంత్రివర్యులు గంటా శ్రీనివసరావు జీవీఎంసీ నిధులనుంచి శాంక్షన్ చేయించిన 19.80 లక్షల రూపాయలతో కళ్యాణ మండపమును నిర్మిం చుటకు భీమిలీ నియోజకవర్గ ఇంచార్జి చిక్కాల విజయ బాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఎన్నాళ్ళనుంచో కాలనీ వాసులు కల్యాణ మండపం గూర్చి ఎదురు చూస్తున్నారు అని ఈ విషయం గంటా శ్రీనివాస రావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన శ్రద్ద తీసుకొని 300 గజాల విస్తీర్ణంలో కల్యాణమండపం నిర్మించుటకు వర్క్ శాంక్షన్ చేయించారని విజయబాబుగారు మాట్లడుతూ తెలిపారు .ఈ మండపము శంకుస్థాపనచేయటం ఆనందంగా ఉందని త్వరలో మండపం ప్రజలకు అందుబాటులోకివచ్చి ప్రజల అవసరాలకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి విశాఖజిల్లా అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్, టిడిపి నాయకుడు కో -ఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కర్రి అప్పలస్వామి మరియు టిడిపి 72 వ వార్డ్ అధ్యక్షుడు పి.వి నరసింహం టిడిపి నాయకుల గంట్ల కిరణ్ బాబు, రాజనాల సత్తిబాబు, లోగిశ గణేష్, మజ్జి సూరిబాబు, కొలుసు గురునాద్, యర్రా వరంబాబు జన్మభూమి కమిటీ సభ్యులు నరవల అప్పారావు మేకల కాసు గోపాల్ విశాఖజిల్లా అర్బన్ యువత ఉపాధ్యక్షుడు సతివాడ శంకరరావు, పంచదార్ల శ్రీనివసరావు, లొడగల వరలక్ష్మి, విజినిగిరి కృష్ణవేణి ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భీష్మారావు, మార్తాండ్‌లకు అవార్డులు


బాలమేధావి అవార్డు గ్రహీత మార్తాండ్

విజయనగరం: విజయనగరానికి చెందిన ఎం.భీష్మారావు, మార్తాండ సంగీతంలో తమప్రతిభను చాటి అవార్డులను కైవసం చేసుకున్నారు. శ్రీకాకుళం బాలరంజని మూడవ వార్షికోత్సవ సందర్భంగా సంగీతంలో ఎం.భీష్మారావు, తబలా వాయిద్యంలో కె.మార్తాండ్‌ల ప్రతిభను గుర్తించి బాల మిత్ర, పురస్కారాన్ని భీష్మారావుకు బాలమేధావి పురస్కారాన్ని మార్తాండ్‌కు ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంశ్రీకాకుళంలో జరుగుతుంది.

# అలరించిన వేణుగానం

విజయనగరం: శంబర జాతర సందర్భంగా శంబర పోలమాంబ ఆలయ ప్రాంగణంలో ఇటీవల ప్రసిద్ధ వేణుగాన వాయిద్య కళాకారులు ఎం.వి.కామేశ్వరరావు కర్ణాటక కచేరీ జరిగింది. ఈకార్యక్రమానికి మృదంగంపై వి.సత్యం, వాయులీనంపై పి.నరసింగరావు సహకారం అందించగా శ్రోతలను ఆద్యాంతం కచేరి అలరించింది.

# గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు కేటాయింపు

ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో పదాధికారుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పివిఎన్.మాధద్ అతిధిగా విచ్చేసారు. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు ఎం నాగేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 16,713 కోట్లు కేటాయించింది అని పల్లెల్లో రోడ్లు, మౌలిక వసతుల రూపకల్పనకు రూ 14.34 లక్షల కోట్లు కేటాయించారు అని అన్నారు. ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజనతో మరిన్ని గ్రామీణ రోడ్లు అనుసంధానం 2022 నాటికీ అన్ని గ్రామాలలో పక్కా రోడ్లు నిర్మాణం చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న విశ్వ విద్యాలయాలకు ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ రూ 10 కోట్లు. ఏపీ నిట్ కు రూ 54 కోట్లు. ఏపీ ఐఐటీ కి రూ 50 కోట్లు. ఏపీ ఐఐఎం కు రూ 42 కోట్లు. ఏపీ ట్రిపుల్ ఐటీ కు రూ 30 కోట్లు. ఇండియన్ ఇంస్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ కు రూ 5 కోట్లు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం కు రూ 32 కోట్లు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు రూ 19.62 కోట్లు విశాఖపట్నం పోర్టుకు రూ 108 కోట్లు కేటాయించడం జరిగింది అని అన్నారు.ఈ సందర్భంగా నగర అధ్యక్షులు వి. నాగేంద్ర మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్ గా ప్రకటించింది. ఇందుకుగాను రూ 4,662.28 కోట్లు కేటాయించడం జరిగింది అని తెలియ జేశారు. అలాగే విశాఖ రైల్వే జోన్ కు కేంద్రం సానుకూలంగా ఉంది అని అందుకుగాను కమిటీ వెయ్యడం జరిగింది అని తెలియజేశారు. అలాగే కొత్త రైల్వే లైన్లు, ట్రిపుల్ లైన్లు, విద్యుదీకరణ కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది అని అన్నారు. సంకీర్ణ ప్రభుత్వాలలో ఉండే పార్టీలు పాటించవలసిన, కనీస బాధ్యత, కర్తవ్యం పాటించడం లేదు. సంకీర్ణ ప్రభుత్వాలలో సమస్యలు వుంటే కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రులతో కలిసి సమస్యలపై చర్చించాలి కానీ బహిరంగంగా రోడ్డు పై విమర్శలు చేయడం, పార్లమెంట్ లో నిరసనలు తెలియచేయడం సరైన పద్ధతి కాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, నరేంద్ర ప్రకాష్, పి.వి.నారాయణరావు, బుద్ధా లక్ష్మి నారాయణ, రవీంద్ర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దుర్గ రాజు, కేశవ కాంత్, దీపికా, సుహాసిని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బిజిఎం ఇంగ్లీషు మీడియం హై స్కూల్‌కు సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రధమ బహుమతి



భీమునిపట్నం : ఈ నెల పదిహేడు న అవంతీ గ్రూప్ ఆఫ్ ఇన్సట్యూట్ అఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ వారు నిర్వహించిన దక్షితా 2౦18 స్కిల్ ఫిల్ లో బాగంగా నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ లో బి.జి.ఎం ఇంగ్లీషు మీడియం హై స్కూల్ విద్యార్థులు తయారు చేసిన సోలార్ ఎనర్జీ తో పని చెసే లోకాస్ట్ వెజిటబుల్ క్లీనర్ కు ప్రధమ బహుమతి గెలుపొందారు. విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ నారాయణమూర్తి రాజు, పాఠశాల వైస్ చైర్మన్ పి.ఎస్.చందులు ఉపాద్యాయులు అభినందించారు.

# అమ్మకాలు పెరిగినప్పుడే లాభాలు

కొయ్యూరు : రోజూ డిపోలను తెరవడం వల్ల అమ్మకాలు పెరుగుతాయని, తద్వారా అధిక లాభాలు పొందవచ్చని చింతపల్లి జిసిసి డిఎం పార్వతమ్మ అన్నారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ వారిచే
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

# రాష్ట్ర భవిష్యత్ కోసం నూతనమైన అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నాము


రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు




విశాఖపట్నం: రాష్ట్ర భవిష్యత్ కోసం నూతనమైన అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాధికార మిత్రలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇటీవల జన్మభూమి కార్యక్రమం పండగ వాతావరణంలో జరుపుకున్నామని, ఇందులో సాధికార మిత్రలు పెద్ద ఎత్తున సహకరించారన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4లక్షల మంది సాధికార మిత్రలు ఉన్నారని, మీ అందరికి అన్ని విధాలుగా చేయూత ఇస్తామని, గ్రామాలన్నింటిని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. చంద్రన్న బీమా, పింఛన్లలు 11 పరిష్కారవేదిక, బయోమెట్రిక్, జలభద్రత, గృహ భద్రత, ఆరోగ్య భద్రత, మరుగుదొడ్లు నిర్మాణాలు, చంద్రన్న పెళ్లికానుక తదితర పథకాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమాలన్ని ప్రజలకు సక్రమంగా అందేలా చేసే బాధ్యత సాధికార మిత్రలదేనన్నారు. సమాజంలో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా నిలదొక్కకొనేందుకు కనీసం నెలకు రూ.10వేలు ఆదాయం వచ్చే విధంగా నిధులను ఇస్తున్నామని, రైతులకు రుణామాఫీ రూ.24కోట్లు చేశామని, వృద్ధులకు, వితంతువులకు పింఛన్లను పెంచామన్నారు. వచ్చే ఎన్నికల లోపల రాష్ట్రవ్యాప్తంగా 19లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయ నున్నామన్నారు. అదేవిధంగా మార్చి లోపల రాష్ట్రాన్ని సంపూర్ణ మలవిసర్జన రహితగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరూ ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలన్నారు. బాగా పనిచేసిన సాధికార మిత్రులకు పోలవరంతో పాటు, పలు ప్రదేశాలకు తీసుకువెళ్లి అభివృద్ధి కార్యక్రమాలను చూపిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, సత్యసాయి శ్రీనివాస్, శ్రీనివాసన్, జయప్రకాష్ నారాయణ్, సాధికరా మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# డీసీ ఎంఎస్ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ



అనకాపల్లి : డీసీ ఎంఎస్ పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో నూతన పాలకవర్గం ప్రభుత్వ నియమించింది. అయితే గత పాలకవర్గంలోని, చైర్మన్‌నే మరళా ఫించన్ ఇన్‌చార్జీగా నియమించగా ఉపాధ్యక్షునితోపాటు, ఇతర డైరెక్టర్లు, సభ్యులుగా నియమించనట్లు ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. సంస్థ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఫించన్ ఇన్‌చార్జీగా ముక్కా మహాలక్ష్మినాయుడుగా సభ్యులుగా ఎం. బంగార్రాజు, బి. వెంకన్నపాత్రుడు, ఎస్ఎన్ఎన్ నర్సింగరావు, ఎం. నాగేశ్వరావు, బి. సన్యాశిదొరలు బిజినెస్ మేనేజర్ ఎస్ఎస్ఎస్ చంద్రకుమార్ వారితో ప్రమాణం చేయించారు. వీరి పదవీకాలం ఆగస్టు 15 తో ముగిస్తుందన్నారు.

మహారాజశ్రీ విశాఖపట్నం Prl.Senior Civil Judge వారి కోర్టు

OS 1318/07 IA 497/17

గొల్లవిల్లి నూకలమ్మ వ॥ ...Petitioners

గొల్లవిల్లి అప్పలనాయుడు వ॥ ...Respondents

**నోటీసు**

R3: గుంటూరు లక్షుమమ్మ
W/o. లేటు కన్నబాబు(65సం॥),
చినముషిడివాడ, పెందుర్తి మండలం, విశాఖపట్నం.

R7: గొల్లవిల్లి శివ, S/o లేటు సింహాచలం,
హిందూ, 40సం॥రాలు, చినముషిడివాడ,
పెందుర్తి మండలం, విశాఖపట్నం.

పై నెంబరు I.A లో మీ యొక్క నోటీసు నిమిత్తం తే.06-03-2018కి వాయిదా పడియున్నది. ఆ దినము మీరు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో ఉ॥ 10.30 ని॥లకు హాజరు కావలయును. లేనియెడల మీ పై పరోక్షంగా తీర్పు చెప్పబడును.

M.Satyanarayana
Advocate
Visakhapatnam.
Ph: 2512627.

VSP,
Dt: 05-02-2018

# ప్రభుత్వం దృష్టికి అగ్రిగోల్డ్ బాధితుల సమస్య



అమలాపురం : అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను దృష్టికి తీసుకు వెళ్లి వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తూర్పుగోదావరి జిల్లా తెలుగు మహిళ కార్యనిర్వాహణ కార్యదర్శి బి.ఎస్. రాధమ్మ హామీనిచ్చారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ అగ్రిగోల్డ్ బాధితులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి ఆమె వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అగ్రిగోల్డ్‌లో డిపాజిట్లు చేసి మోసపోయిన బాధితులకు ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని చర్యలు తీసుకుంటున్నారని ఆమె తెలిపారు. అగ్రిగోల్డ్‌లో మోసపోయి తనువు చాలించిన కుటుంబాల వారికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు. అగ్రిగోల్డ్ సంస్థను కొనుగోలు చేసేందుకు జీ గ్రూపులోని జిఎస్‌ఎల్ సంస్థ ముందుకు వచ్చిందని, ఇప్పటికే రూ.10 కోట్లు బ్యాంకులో డిపాజిట్ చేసిందని, మరో వెయ్యి కోట్లు డిపాజిట్ చేసేందుకు జిఎస్-ఎల్ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసిందని, ఆమె గుర్తు చేశారు. జిఎస్‌ఎల్ సంస్థ కోరిన విధంగా అగ్రిగోల్డ్ ఆస్తులు, డిపాజిట్లు వివరాలను వారికి అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆమె తెలిపారు. అగ్రిగోల్డ్ స్కామ్ మొత్తం గత ప్రభుత్వం హయాంలో జరిగిందని, దానిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆమె తెలిపారు. బాధితుల సమస్యలను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు ద్వారా ఉపముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిపిం చేందుకు తన వంతు కృషి చేస్తామని రాధమ్మ హామీ ఇచ్చారు.

# స్మార్ట్ నిర్మాణాలకు ఫెనెస్టా ఉత్పత్తులు



విశాఖపట్నం : విశాఖ స్మార్ట్ సీటీగా రూపొందుతున్న తరుణంలో స్మార్ట్ కిటీకీలు, తలుపులు కోసం తమ సంస్థ నగరంలో శంకర మఠం రోడ్డు శాంతిపురంలో షోరంను ప్రారంభించడం జరిగిందని బిజినెస్ హెడ్ సాకేత్ జైన్ తెలియజేశారు. షోరూంను బుధవారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తమ కంపెనీ 2010లో ప్రారంభించడం జరిగిందని, పెద్ద ప్రాజెక్ట్‌లు చేసి మన్నలు పొందిన సంస్థగా ఫెనెస్టా పేరుగాంచిందన్నారు. ఎటువంటి హుదూద్ లాంటి తుఫాన్లు తట్టుకునేలా యుపివిసీ కిటీకీలు, తలుపులు అందచేస్తున్నామన్నారు. ఎటు వంటి డస్ట్, సౌండ్ కూడా దరిచేకుండా చాలా రిచ్‌లుక్‌తో వినియోగదారుడి సౌలభ్యం మేరకు ఉత్పత్తి చేస్తున్నామన్నారు. డిజైన్ నుండి అమర్చేవరకు పూర్తిగా తమ సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎ సత్యప్రసాద్, ఆదిత్య, విశాలిన్ శాస్త్రీ, రవి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్నభీమా పరిహారం బాండ్‌లు పంపిణి

భీమునిపట్నం : స్థానిక 17 వార్డు లో మరణించిన ఎర్నింటి కన్నతల్లి 52 మరణిం చడంతో చంద్రన్నభీమా క్రింద 5,000 రూపా యల బాండ్‌ను నామిని అయిన ఆమె కుమారుడు కిరణ్‌కి భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు అందజేశారు. మిగిలిన 25,000 రూపాయల నామిని బ్యాం కు ఖాతాలో పడతాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న భీమా ప్రతీ వ్యక్తి చేయించుకోవాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు అప్పికొండ . అప్పలనాయుడు చురకల రమణ , ఎస్.జోగరావు గిడుతూరి. శ్రీనివాసరావు, దాసరి వెంకటేష్, చంద్రన్నభీమా మిత్ర వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 25వ తేదీన సత్యదేవుని సన్నిధిలో సరస్వతీదేవి పూజ

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం పుణ్యక్షేత్రము శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో 25 వ తేదీన పాల్గున శుద్ధ దశమి ఆదివారము రోజున శ్రీ సత్యదేవుని సన్నిధిలో విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించుటకుగాను దేవస్థానం నిత్య కళ్యాణ మండపం నందు ఉదయం 9 గంటలకు శ్రీ సరస్వతీ దేవి పూజ నిర్వహించుటకు దేవస్థానం అధికారులు నిర్ణయించడమైనది. సదరు పూజా కార్యక్రమం అనంతరం దేవస్థానం కార్యన్విహణాధికారి వారు, వేద పండితులు, అర్చకులు, పురోహితులు సమక్షంలో విద్యార్దిని, విద్యార్థులకు ఉచితముగా పెన్నులు ఇవ్వడము జరుగును. కావున ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు అందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు.

# తెలుగు తల్లికి పుష్పాభిషేకం



విశాఖపట్నం : బంగ్లా దేశీయుల మాతృభాషాభిమాన బలిదానానికి గుర్తుగా యునెస్కో ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవంగా ప్రకటించిందని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమా మహేశ్వరరావు అన్నారు. మద్దిలపాలెం జంక్షన్‌దరి ఉన్న తెలుగుతల్లి విగ్రహానికి తెలుగుదండు ఆధ్వర్యంలో పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మాతృభాషలు సురక్షితంగా ఉంటేనే నాగరికతలు భావితరాలకు పదిలంగా అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యూపీఎస్‌సీ పూర్వపు సభ్యులు ఆచార్య కె.ఎస్. చలం, ఆచార్య విశ్వేశ్వరం, ప్రజా గాయకుడు వంగపండు ప్రసాద్, బీజేవైఎం నాయకులు ఆడారి కిషోర్‌కుమార్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సింహాద్రప్పుడు, డాక్టర్ జాలాది విజయ, తిరుపతి రాజమన్నార్, తెలుగుదండు వ్యవస్థాపకుడు ఫణిశయన సూరి తదితరులు పాల్గొన్నారు.

# అవంతి ఫార్మసీలో ముగిసిన ఐక్య 2018 జాతీయసదస్సు



భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఫార్మసీ లో ఐక్య 2018 జాతీయసదస్సు ముగింపుకు అతిదిగా ప్రేమా హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ ఎ.వి.ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య భద్రత కలిప్పించడం ఫార్మసీ, నర్సింగ్, వైద్య రంగాలు అమోగమని ఎ ఒక్క రంగం లేక పోయినా సాధ్యం కాదని అన్నారు. కళాశాల వైస్ ప్రేసిడెంట్ ఎం.వి.వి.ఎస్.నంధిష్ మాట్లాడుతూ ఈ జాతీయ సదస్సులో విద్యార్దుల నైతిక, సామాజిక మానసిక విలువలు పెంపొందించు కోవాలని సమాజంలో ఫార్మసిట్టులు పాత్ర గణనియమని అన్నారు. కళాశాల డైరెక్టర్ శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ ఈ సదస్సుకు సుమారు 1200 మంది వివిధ కళాశాల నుంచి విద్యార్దులు పాల్గొన్నారు. ఇందులో కళాశాల జనరల్ సెక్రెటరీ ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ ఇ.శ్రావణ కుమార్, వైస్ ప్రేసిడెంట్ ఎం.వి.వి.ఎస్.నంధిష్, డైరెక్టర్లు ఎ. చంద్రశేఖర్, ఎస్.వి.రాఘవరావులు పాల్గొగున్నారు.

# నకిలీ నోట్ల ముఠా గుట్టు రట్టు చేసిన అన్నవరం పోలీసులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర దేవస్థానం హాస్పిటల్‌కి దగ్గరలో నకిలీ కరెన్సీ నోట్లను మార్పిడి చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన అన్నవరం పోలీసులు అన్నవరం గ్రామం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రక్కన దేవస్థానం హాస్పిటల్ కి ఎదురుగా నకిలీ 50,000 రూపాయల అసలు నోట్లకుగాను లక్ష రూపాయలు విలువ గల 2000 రూపాయలు దొంగనోట్లు 50నోట్లు మార్పిడికి యత్నిస్తున్న విశాఖ జిల్లా టి.దేవాడ గ్రామం కు చెందిన నమ్మి శ్రీనివాసరావు, పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట ఉపారగూడెం వాసి,అతని సహాయకునిగా వచ్చిన కారు డ్రైవర్ మిద్దే.రవికుమార్‌లను ప్రత్తిపాడు సిఐ అద్దంకి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో రాబడిన సమాచారం మేరకు పట్టుకున్న అన్నవరం పోలీస్ సిబ్బంది ఎస్సై పార్దసారధి,అడిషనల్ ఎస్సై చిరంజీవి, కానిస్టేబుల్ సూరిబాబు మరియు పోలీసు సిబ్బంది నకిలీ నోట్ల ముఠాను చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసి విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెద్దాపురం డిఎస్పీ చిలక.వెంకట రామారావు పాల్గొన్న ఈ సమావేశంలో ప్రత్తిపాడు సిఐ అద్దంకి.శ్రీనివాసరావు, అన్నవరం ఎస్సై లు పార్థసారథి, చిరంజీవి మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



గాజువాక: స్టీల్ ప్లాంట్ టియన్‌టియుసి యూనియన్ ఆద్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉక్కునగరంలోని తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలను వేసి, మిఠాయిలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి స్టీల్‌ప్లాంట్ టియన్‌టియుసి ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగు భాష తియ్యదనాన్ని ఎంతో మంది కవులు వివరించారని, దేశభాషలందు తెలుగు లెస్సని శ్రీకృష్ణదేవరాయులు అన్నారు. అటువంటి తెలుగుభాష గొప్పదాన్ని తెలుగువారి ఆత్మాభిమానాన్ని స్టీల్ ప్లాంట్ యాజమాన్యం తూట్లు పొడుస్తుందని విమర్శించారు. తెలుగు వారి త్యాగం చేసిన ఫలితంగా స్టీల్ ప్లాంట్ ఏర్పాడిందని అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో తెలుగు భాషా సెల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో టియన్‌టియుసి నాయకులు బలిరెడ్డి సత్యన్నారాయణ, పట్టారామఅప్పారావు, మంత్రి అప్పారావు, కొల్లి నాగేశ్వరరావు, గుమ్మడి నరేంద్ర సి.హెచ్. సూర్యరావు తదితరులు పాల్గొన్నారు.

## బి.జి.ఎం ఇంగ్లీషు మీడియం హై స్కూల్‌కు సైన్స్ ఎగ్జిబిషన్ లో ప్రధమ బహుమతి



భీమునిపట్నం : ఈ నెల పదిహేడు న అవంతీ గ్రూప్ ఆఫ్ ఇన్సట్యూట్ అఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ వారు నిర్వహించిన దక్షితా 2018 స్కిల్ ఫిల్ లో బాగంగా నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ లో బి.జి.ఎం ఇంగ్లీషు మీడియం హై స్కూల్ విద్యార్థులు తయారుచేసిన సోలార్ ఎనర్జీ తో పని చెసే లోకాస్ట్ వెజిటబుల్ క్లీనర్ కు ప్రధమ బహుమతి గెలుపొందారు. విద్యార్థులను స్కూల్ కరస్పాన్ డెంట్ నారాయణమూర్తి రాజు, పాఠశాల వైస్ చైర్మన్ పి.ఎస్.చందులు ఉపాధ్యాయులు అభినందించారు.

### దళిత జాతి రక్షణకై సమతా సైనిక్ దళ్ :జాతీయ అధ్యక్షుడు డిగంబర్ కాంబ్లే

# తూర్పులో 'సమతా సైనిక్ దళ్ 'ఆవిర్భావం

### అధ్యక్షునిగా కలవల కృష్ణమూర్తి (గాంధీ)



కాకినాడ : దళిత జాతి మాన...ప్రాణ రక్షణకై సమతా సైనిక్ దళ్ ఆవిర్భవించిందని సమతా సైనిక్‌దళ్ దక్షిణ భారత దేశ అధ్యక్షులు మార్షల్ డిగంబర్ కాంబ్లే అన్నారు. స్థానిక గ్రంధి బాజ్జి కళ్యాణ మండపంలో సమతా సైనిక్ దళ్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంబ్లే మాట్లాడుతూ సమతా సైనిక్ దళ్ మాత్రమే మనువాదులను ధీటుగా ఎదుర్కోగలదన్నారు. గ్రామ గ్రామానికి సమాతా సైనిక్ దళ్‌ను విస్తరించడం జరుగుతుందన్నారు. ఇది దళిత, బడుగు, బలహీన వర్గాలకు రక్షణ కవచంలా సమతాసైనిక్ దళ్ ఏర్పాడు తుందన్నారు. 1942లో బి ఆర్ అంబేద్కర్ స్వయంగా సమతా సైనిక్ దళ్‌ను ఏర్పాటు చేసారన్నారు. దళితులకు రాజ్యాంగ పరమైన రక్షణ ఉన్నప్పటికీ కులవివక్ష, దాడులు, అత్యాచారాలను నియంత్రించ లేకపోవడం భాదాకరమని ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందన్నారు. దీనికి గరగపర్రు, ఆగిరపల్లి, దేవరపల్లి, పెదగొట్టిపాడు, పెందుర్తి వంటి మరెన్నో సంఘటనలు నిదర్శనమన్నారు. ఈ సంఘటనలలో తెలుగు దేశం పార్టీ నాయకులే దళితులపై దాడులు చేసారన్నారు. వీటిపై ఖచ్చితంగా తమ సైనిక్‌దళ్ న్యాయపోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో నికృష్టమైన పాలన సాగుతుంటే ప్రతిపక్షం కూడా ప్రేక్షక పాత్ర వహిస్తుందన్నారు. దలితులపై జరిగే అరాచకాలను ధీటుగా ఎదుర్కొనడం జరుగు తుందని జాతీయ కమిటీ సభ్యు లు విక్టర్ ప్రసాద్ అన్నారు. సమతా సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుని గా కలవల కృష్ణమూర్తి(గాంధీ) నియమిస్తున్నట్లు కాంబ్లే తెలిపారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా తాతపూడి శ్రీను, ఉపాధ్యక్షులుగా లింగం శివ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డేగల సూర్యప్రకాష్, కార్యదర్శులుగా నాగ్‌సేన్ బోధి, వీధి మురళీ, రాష్ట్ర ఎగ్జికుటీవ్ మెంబర్‌గా బచ్చుల కామేశ్వరరావులను నియమించడం జరిగి దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్ర బాబు, అధికార ప్రతినిధి కంచర్ల చిట్టిబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి సృజన్‌రాజ్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నిబద్దతతో పనిచేస్తా: కలవల గాంధీ

దళిత జాతి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా నిబద్దత కలిగి సైనికునిలా పనిచేస్తానని జిల్లా అధ్యక్షుడు కలవల కృష్ణమూర్తి అన్నారు. అంబేద్కర్‌ను అమ్మేసే సంఘాలు ఏర్పాడటం విచారకర మాన్నారు. దళిత జాతికి న్యాయంచేయడానికి ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా వాటికి ఎదురునిలుస్తానన్నారు. సమతాసైనిక్ దళ్‌కు జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

### మఠంభూముల వ్యవహారంపై

# విచారణకు కలక్టర్ ఆదేశం



కాకినాడ, : తొండంగిమండలం పరిధిలోవున్న ఉత్తరాధిమఠానికి చెందిన సుమారు 410 ఎకరాల భూమిపై ఇటీవల వచ్చిన ఆరోపణలను జిల్లా కలక్టర్ దృష్టికి ఉత్తరాధిమఠ అధీకృత అధికారి (జనరల్ పవర్‌ఆఫ్ అటార్ని హెూల్డర్) పండిత కానుగోవి వాసుదేవాచార్ (విజయవాడ) తీసుకువెళ్ళారు. తూర్పుగోదావరి జిల్లా కలక్టర్‌ను ఆయన చాంబర్‌లోకలసి మఠంభూముల విషయంపై వస్తున్న వరుస కథనాలపై స్పందించి విచారణ జరిపించాల్సిందిగా విజ్ఞప్తిచేసారు. మఠానికి చెందిన భూములను ఎవరికి ఇంతవరకూ క్రయవిక్రయాలు చేయలేదని ఆయన స్పష్టంచేసారు. మఠంస్వామీజి అనుమతితోనే రైతులు ఆయా భూములలో వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని వివరించారు. మఠ మూలరామ దేవుళ్ళ కైంకర్యనిమిత్తం పిఠాపురం మహారాజు అందజేసిన భూములను ఆ ప్రాంత ప్రజలు మూడుతరాలనుండి వ్యవసాయం చేసుకుంటూ మఠానికి ఎప్పటికప్పుడు వివరాలను అందిస్తున్నారని వివరించారు. ఈ భూములన్ని మఠానికి చెందినవేనని సంబంధిత అధికారిక పత్రాలుకూడా వున్నాయని వివరించారు. పి. అగ్రహారంలో రైతులు ఆందోళనచేయడాన్ని ఇటీవల తమ దృష్టికి రైతులు తీసుకురావడం జరిగిందని దానిపై కలక్టర్‌నుకలిసి వాస్తవవివరాలను వివరించడం జరిగిందని తెలిపారు. ఈ అంశంపై స్పందించిన జిల్లా కలక్టర్ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. ఈ భూములకు సంబంధించిన పత్రాలను అందజేయాలని సూచించారు. జాయింట్ కలక్టర్‌ను ఉద్దేశించి ఈ భూముల విషయంపై తక్షణమే సమగ్రవిచారణ జరపమని సంబంధిత పెద్దాపురం ఆర్‌డిఓ ను సమగ్రనివేదికను అందజేయాలని ఆదేశించారు. అనంతరం పెద్దాపురం ఆర్‌డిఓతో వాసుదేవాచార్ మాట్లాడుతూ పి. అగ్రహారంలోవున్న భూములతాలూకు పత్రాలను అందజేస్తామని దీనికి సంబంధించిన విచారణ త్వరగా నిర్వహించాల్సిందిగా కోరారు. వాసుదేవాచార్‌తో పాటు ఉత్తరాధిమఠ న్యాయవాది అంగర బిందుమాధవరావు, కాకినాడ మధ్వసభ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్రస్వామి, కార్యదర్శి కోపెల్ల శేషగిరిరావు, ఉపాధ్యక్షులు తాడూరి రంగారావు, సంయుక్త కార్యదర్శి యాతగిరి పరశురామ్, కార్యవర్గ సభ్యులు జమ్మిరవీంద్ర, రాచూరి శేషు ప్రభుతులు కలక్టర్‌ను కలిసినవారిలో వున్నారు.

**మఠంభూములు ప్రభుత్వం పరిరక్షించాలి :**

తూర్పుగోదావరి జిల్లా తొండంగిమండలం పి అగ్రహారంలోవున్న 400 ఎకరాల భూమి ఉత్తరాధిమఠానికి చెందినదని గతంలో ధర్మప్రచార, వేదవిద్యార్థుల పోషణ మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకోసం దాతలు ఈ భూమిని మఠానికి అందజేసారని కాకినాడ మధ్వసభ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్రస్వామి స్పష్టంచేసారు. ఉత్తరాధిమఠ శ్రీ మూల రామ, శ్రీ దిగ్విజయరామ నిత్యకైంకర్యనిమిత్తం దాతలు ఇచ్చిన భూమిని అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం పరిరక్షించాల్సిందిగా ఆయన విజ్ఞప్తిచేసారు. నిత్యము ధర్మప్రచార వేద పరిరక్షణ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నారని ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా న్యాయంచేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తిచేసారు.

# విధ్యార్థినిలు ఉన్నత విలువలతో ఎదగాలి




గాజువాక: విద్యార్థులు ఉన్నత విలువలతో ఎదగాలని సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ ఇమాక్యులేట్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో సీనియర్ విద్యార్థినులకు బుధవారం నిర్వహించిన వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రేమ, సహనం, సర్ధుబాబు, స్నేహం వంచి మంచి గుణాలను అలవాటు చేసుకోవాలని, సమాజానికి, దేశానికి యువత ఉపయోగపడాలని సూచించారు. ఇంటర్‌మీడి యట్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి నగేష్ మాట్లాడుతూ మహిళలు విద్యావంతులుగా ఎదగాలని, అప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని అన్నారు.

విద్యార్థినిలు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మందుగా వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థినిలకు సిస్టర్ ప్రేమ, సిస్టర్ జానిస్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్ భాగ్యలక్ష్మి జ్ఞాపికలను ప్రశంసా పత్రానలు అందించారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డెక్ మెంబర్ విలాస మూర్తి, సెయింట్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ రాష్ట్ర ఎస్సీ సెల్ సభ్యులుగా మర్డపూడిపరదేశి



గాజువాక: వైయస్ఆర్ రాష్ట్ర ఎస్సీ సెల్ సభ్యులుగా గాజువాక పెదగంట్యాడ ప్రాంతానికి చెందిన వైకాపా నాయకులు మర్డపూడి పరదేశి ఎన్నికయ్యారు. ఇందుకు సంబందించిన ఉత్వర్వులను రాష్ట్ర ఎస్సీ కమిటి అధ్యక్షులు యం. నాగరాజు జారీ చేసినట్లు గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి తెలిపారు. బుధవారం టియన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో తొలుత రాష్ట్రఎస్సీసెల్ సభ్యులుగా ఎన్నికైన మార్డపూడి పరదేశికి పుష్పగుఛ్చాన్ని అభినందనలను తెలిపారు. ఈ సంధర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసిన వారిని పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని, అందుకు ఉదాహరణ మర్డపూడి పరదేశేనని అన్నారు. రాష్ట్ర వైకాపా అద్యక్షులు వైయస్ జగన్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందన్నారు. దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి న్యాయంకోసం పాటుపడాలని సూచించారు. మార్డపూడి పరదేశి మాట్లాడుతూ పార్టీ తనను నమ్మి పదవిని ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు జగన్‌కు, సహకరించిన పెద్దలు నాగిరెడ్డి, తోటినాయకులకు కృతజ్ఞతలను తెలిపారు. దళిత సంక్షేమం, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా ట్రేడ్‌యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రినాథ్, వై.మస్తానప్ప, కాకినాడ పెంటారావు, ములకలపల్లి పెంటారావు, పెద్దాడరాము, టేకేటి సింహాచలం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలంక పర్యటనకు

# కీలక ఆటగాళ్లు దూరం!




ముంబయి: ఆతిథ్య దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఓటమి అనంతరం భారత ఆటగాళ్లు బీసీసీఐపై మండిపడ్డారు. బిజీ షెడ్యూల్ కారణంగా ఆటగాళ్లకు విశ్రాంతి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇప్పుడు బీసీసీఐ ఆచితూచి అడుగులు వేస్తోంది. ప్రతిష్టాత్మక టూర్లకు ముందు జట్టులోని కీలక ఆటగాళ్లకు విశ్రాంతి ఇవ్వాలని నిశ్చయించుకుంది.

ఈ నేపథ్యంలోనే మార్చి 6నుంచి శ్రీలంకలో జరగనున్న ముక్కోణపు టీ20 సిరీస్‌కు ప్రస్తుత జట్టులోని పలువురు ఆటగాళ్లను దూరం చేయాలని భావిస్తోంది. కాకపోతే ఎవరెవరికి విశ్రాంతి కల్పించాలన్న దానిపై బీసీసీఐ ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. గత ఏడాది డిసెంబరులో లంకతో వరుస సిరీస్‌లు ముగిసిన రెండు మూడు రోజుల వ్యవధిలోనే కోహ్లి సేన దక్షిణాఫ్రికా గడ్డపై అడుగుపెట్టింది. పది రోజులు విరామం కూడా లేకుండానే దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ మొదలెట్టింది. దీంతో అప్పట్లో మాజీ క్రికెటర్లతో పాటు జట్టులోని పలువురు ఆటగాళ్ల అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మరోపక్క దక్షిణాఫ్రికా కూడా భారత్‌తో టీ20 సిరీస్ అనంతరం సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో తలపడనుందది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆ దేశ బోర్డు కీలక ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చింది.

ఇప్పుడు ఇదే బాటలో నడవాలని చూస్తోంది బీసీసీఐ. ఎందుకంటే ఏప్రిల్‌లో ఐపీఎల్ ప్రారంభంకానుంది. ఆ తర్వాత భారత్.. అఫ్గానిస్థాన్‌తో ఏకైక టెస్టు, వెంటనే ఐర్లాండ్‌తో టీ20లు ఆడి ఇంగ్లాండ్‌కు పయనమవ్వనుంది. దక్షిణాఫ్రికా పర్యటన ముగించుకుని భారత్ చేరుకునే టీమిండియా స్వల్ప వ్యవధిలోనే శ్రీలంక వెళ్లాల్సి ఉంది. మార్చి 6 నుంచి భారత్-శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య ముక్కోణపు టీ20 సిరీస్ జరగనుంది. ఇంత బిజీ షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకున్న బీసీసీఐ సఫారీ పర్యటన ముగించుకుని వచ్చిన భారత జట్టులో పలువురు ఆటగాళ్లకు విశ్రాంతి ఇవ్వాలనుకుంటోంది. వారి స్థానంలో రిషబ్ పంత్, సంజు శాంసన్, మయాంక్ అగర్వాల్‌తో పాటు మరికొందరికీ అవకాశం ఇవ్వాలని చూస్తోంది. ఎవరికి విశ్రాంతి దక్కుతుందో.. వారి స్థానంలో ఎవరు చోటు దక్కించుకుంటారో తెలియాలంటే కొద్ది రోజుల వేచి ఉండాల్సిందే.

## అమ్మవారి పండుగ సందర్భంగా

# నూకాలమ్మ గుడి ముస్తాబు

భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత నూకా లమ్మ పండుగ సందర్భంగా గుడిని సుందరం గా తీర్చి దిద్దుతున్నారు. వంశపారంపర్య ఆలయపూజారి చౌదరి సత్యారావు కుమారులు చౌదరి సత్యరాజ్ మాట్లాడుతూ మార్చి 3 న అమ్మవారి చాటింపు , 8 న పొలిమేర, మార్చి 15న తోలేళ్ళు 16 న అనుపు ,17 న పాపమ్మ పండగ, 18 న ఉగాది, దొడ్డి అచ్చమ్మ పండగ ఈ ఉత్సవాలు నాలుగు రోజులుపాటు ఘనంగా నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ పండుగ నేపద్యంలో గత కొద్ది రోజులుగా గుడి కి రంగు లు వేసి అందంగా తయారు చేసారు. భక్తులు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని చెప్పారు. ఈ ఉత్సవాలకు ఉత్సవ కమీటి గౌరవ అద్యక్షులుగా గంటా ప్రతినిధి చిక్కాల బాబు, అద్యక్షులు వాసుపల్లి కొండబాబు, సెక్రటరిగా గిడుతూరి.శ్రీనివాసరావు, కోశాధికారి పలుకూరి.శ్రీనివాసరావు (క్లబ్ శ్రీను), అర్గ నైజింగ్ సెక్రటరిగా గాడు.అప్పలనాయుడు (ఆనంద్), కో ఆర్డినేటర్‌గా కాసరపు.ఎల్లాజీలు ఆలయనిర్మాణ కమీటి, ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్స్, ఆద్వర్యంలో నిర్వహిస్తారు.

## భీమిలి జోనల్ కార్యాలయంలో

# ఒబిసి వారికి స్వయం ఉపాది ఇంటర్వ్యూలు



భీమునిపట్నం : భీమిలి జోనల్ కార్యాలయం యు.సి.డి.విబాగం లో జోనల్ కమీషనర్ బి.సన్యాసినాయుడు ఆద్వర్యంలో ఒబిసి కేటగిరి వారికి స్వయం ఉపాది కల్పన కార్యక్రమంలో భాగంగా సంబంధిత బ్యాంకు మేనేజర్లు ద్వారా 81 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు భీమిలి జోన్ టి.డి.పి అధ్యక్షులు గంటా నూకరాజు టి.పి.ఆర్.ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బ్రాండిక్స్‌లో గల కంపెనీల్లో

# నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### వైఎస్ఆర్ జిల్లా టియుసి ప్రదాన కార్యదర్శి చోడిపల్లి అప్పారావు



అచ్యుతాపురం: బ్రాండిక్స్‌లో షోర్ టు షోర్ కంపెనీలో పనిచేస్తున్న సీనియర్ ఎక్జిక్యూటీవ్ అనితా మెహ్రాపై లైంగిక వేదింపులు, అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని వైఎస్ఆర్ టియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి చోడిపల్లి అప్పారావు డిమాండ్ చేసారు. బుదవారం ఆయన బ్రాండిక్స్ కంపెనీలో మహిళా ఉద్యోగులపై రోజు రోజుకూ వేదింపులు ఎక్కువ అవుతున్నాయని దీనిపై సమగ్ర దర్యాప్తుచేసి నిందితులను కఠినంగా శిక్షించాలని స్థానిక డెప్యూటీ తాహశీల్దార్ గారికి వినతిపత్రం అందజేసారు. బ్రాండిక్స్ కంపెనీలో ప్రత్యేకంగా పోలీస్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. బ్రాండిక్స్ కంపెనీలో జరిగే వీకెండ్ పార్టీల్లో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, కించపరచడం కూడా జరుగుతుందని ఆరోపించారు. గతంలో బ్రాండిక్స్ కంపెనీలో పని చేసిన ఒక హెచ్‌ఆర్ అధికారి అసభ్యంగా ప్రవర్తించిన దృష్యాలు యూట్యూబ్‌లో ప్రసారాలు చేయడం జరగడం తో దీనిపై వామపక్షాలు పెద్దఎత్తున దర్నాలు చేయడం జరిగిందన్నారు. బ్రాండిక్స్ కంపెనీలో జరుగుతున్న అవకతవకలు, లైంగిక వేదింపులు, అత్యాచారాలపై హైకోర్టు న్యాయమూర్తిచే సమగ్ర దర్యాప్తు జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని చోడిపల్లి అప్పారావు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో డెప్యూటీ తాహశీల్దార్ గారికి వినతిపత్రం అందజేసారు.

# డిమాండ్ లేమి.. దిగొచ్చిన పసిడి ధర

దిల్లీ: అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, స్థానిక ఆభరణాల తయారీదారుల నుంచి డిమాండ్ మందగించడంతో వరుసగా రెండో రోజు బంగారం ధర తగ్గింది. నిన్న రూ.100 తగ్గిన పసిడి నేడు మరింత కిందికి దిగింది. బుధవారం రూ.250 తగ్గడంతో పది గ్రాముల బంగారం ధర రూ.31,450కి చేరింది. డాలరు విలువ పెరగడంతో పాటు అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా పసిడి ధర భారీగా తగ్గిందని బులియన్ ట్రేడింగ్ వర్గాలు వెల్లడించాయి. ఇక పసిడి బాటలోనే వెండి పయనించింది.

# దళితుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం


## ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ



పిఠాపురం : దళితుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యంఅని ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ అన్నారు. కందరాడ గ్రామ తెలుగుదేశం దళిత నాయకులు మాట్లాడుతూ స్థానిక వై.యస్.ఆర్.సి.పి. నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కించ పరిచే విధంగా కరపత్రాలను పంపిణీ చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్త పరిచారు. సదరు కరపత్రం నందలి ఆరోపణలు అవాస్తవమని, కష్ట కాలంలో ఈ రాష్టాన్ని అభివృద్ధి పధంలో నడిపిస్తున్నటువంటి ముఖ్యమంత్రిపై అబాండాలు మోపడం సరికాదని, పిఠా పురం మండల యస్.సి సెల్ తరుపున మరియు కందరాడ టి.డి.పి నాయకులు ఈ విషయాన్ని ఖండిస్తున్నామని తెలియ జేసారు. దళితుల అభివృద్ధి అంటూ ఏదైనా జరిగితే, అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే జరిగిందని, మరి ఇతర ఏ పార్టీతోనూ జరుగలేదని, అదే విధంగా పిఠాపురంలోని దళితుల అభ్యున్నతి, అభివృద్ధి మన శాసనసభ్యులు ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ అధికారంలోనే జరిగిందని, మరే ఇతర నాయకుడు ఇంత అభివృద్ధి చెయ్యలేదని తెలియపర్చారు. అంతే కాకుండా జి.ఎం.సి. బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గాను, కె.ఆర్. నారాయణన్ని రాష్ట్రపతిగాను, ప్రతిభా భారతిలను శాసనసభ స్పీకర్‌గాను చేయడం కోసం చంద్రబాబు కృషి, సంకల్పమే ఒక మచ్చు తునకని తెలియజేసారు. ఇంకా అనేక మంది దళిత వ్యక్తులకు ఉన్నత స్థానాల్ని కల్పించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. దళితులను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు చంద్రబాబు నాయుడుని విమర్శించే అర్హత వారికి లేదని తెలియజేసారు. అంతే కాకుండా మన రాజధాని అమరావతి లో రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేద్కర్ 125 వ జయంతిని పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్ధం 125 అడుగులు విగ్రహం మరియు 22 ఎకరాలలో సూమారు 100 కోట్ల రూపాయలలో శ్రుతివనాన్ని నిర్మించడానికి పూనుకొన్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని, అలాంటి మహోన్నత వ్యక్తిని, తెలుగు దేశం పార్టీని విమర్శించే అర్హత వై.సి.పి. వారికి లేదని, అంబేడ్కర్‌ని అందరివాడిగా గుర్తించింది తెలుగుదేశం పార్టీనే అని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి. ముంజవరపు విజయలత, దారా త్రిమూర్తులు, ఇజ్జన కాసులు, ఎం. సత్యనారాయణ, బండి సాయి కుమార్, పి. సతీష్, బి. సూరిబాబు, కె. సునీల్ కుమార్, బి. జయరాజ్, చంటి బాబు, ఎం. లక్ష్మణ స్వామి, ఎం. చిన్న పుత్రయ్య మరియు ఇతర దళిత నాయకులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో బిఎల్‌ఒలు నిర్లక్ష్యం చేస్తే చర్యలు

## ఆర్డీవో సూర్యారావు




నర్సీపట్నం : విధి నిర్వహణలో బిఎల్‌ఒలు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పదని ఆర్డీవో కె.సూర్యారావు అన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన బిఎల్‌ఒల సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల నమోదు చేపట్టిన సర్వే ఈ నెల 14తో పూర్తయిందన్నారు. అయి నప్పటికీ బిఎల్‌ఒలు సక్రమంగా ఓటు నమోదు చేయ డంలో వైఫల్యం చెందారన్నారు. ఎక్కువ శాతం మంది ఓట్ల నమోదులో సక్రమంగా పని చేయలేదన్నారు. ఈ నెల 20లోగా ఓటర్ల నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటు హక్కు ఉన్న ప్రతీ ఓటరును నమోదు చేయాల్సిన బాధ్యత బిఎల్‌ఒలపై ఉందన్నారు. ఓట్ల నమోదుకు సంబంధించి సేకరించిన వివరాలను ఓటర్ల వివరాలను జాబితా తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో నర్సీపట్నం, గొలుగొండ తహసీల్దార్లు వి.వి.రమణ, అంబేద్కర్, నియోజకవర్గ స్థాయి బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

# భారత క్రికెట్ ఎదుగుదలకు కారణం ఏమిటి?

## అభిమానులకు ఇర్ఫాన్ ప్రశ్న


దిల్లీ : భారత క్రికెట్ ఎదుగుదలకు కారణం ఏమిటి? అని భారత క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ తన ట్విటర్ ద్వారా అభిమానులకు ప్రశ్న సంధించాడు. అసలే క్రికెట్‌కు మన దేశంలో అభిమానులు ఎక్కువ. అలాంటప్పుడు ఇర్ఫాన్ ప్రశ్నకు స్పందించకుండా ఉంటారా చెప్పండి. తాజాగా ఇర్ఫాన్ పఠాన్ తన ట్విటర్‌లో ఇండియన్ క్రికెట్ లవర్స్ అందరికీ ఒక ప్రశ్న. భారత క్రికెట్ ఎదుగుదల వెనుక ఉన్న కారణం ఏమిటి? అని ప్రశ్నించాడు. అంతే అభిమానులు చిటికెలో స్పందించారు. ఇప్పటికీ జవాబులు చెబుతూనే ఉన్నారు. ఇంతకీ వారు ఇచ్చిన జవాబు ఏమిటి? భారత్ క్రికెట్ ఎదుగుదలకు కారణం ఏమిటో వారి జవాబుల్లో చూద్దాం. అధిక శాతం మంది అభిమానులు భారత క్రికెట్ ఎదుగుదలకు కారణం ప్రధానంగా ముగ్గురని పేర్కొన్నారు. వారే సౌరభ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లి. ఫిక్సింగ్ ఆరోపణలతో సతమవుతున్న భారత జట్టును గంగూలీ తన నాయకత్వంతో సమర్థంగా ముందుకు నడిపించాడు. ఆ తర్వాత ధోనీ ఏ భారత సారథికి సాధ్యం కాని రీతిలో దేశానికి రెండు ప్రపంచకప్‌లు అందించాడు. ఇప్పుడు కోహ్లి.. జట్టును ఎంత విజయవంతంగా నడిపిస్తున్నాడో మరోసారి చెప్పనవసరం లేదు. వన్డే, టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత్ నంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. అంతేకాదు సఫారీ గడ్డపై వన్డే సిరీస్ గెలిచి 20ఏళ్ల అభిమానుల కలను సాకారం చేశాడు. ఈ ముగ్గురు భారత్ క్రికెట్ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని చెప్పడంలో ఎలాంటి అనుమానం లేదు. మరికొందరు అభిమానులు ఎమన్నారంటే..




దేశవాళీ, ఐపీఎల్ కూడా భారత క్రికెట్ ఎదుగుదలలో కీలకపాత్ర పోషించాయని మరవొద్దు. అలాగే కపిల్ దేవ్‌ని కూడా. గంగూలీనే ప్రధాన పాత్ర పోషించాడు. అతడితో పాటు సీనియర్ ఆటగాళ్లైన ద్రవిడ్, లక్ష్మణ్, సచిన్. ఆ తర్వాత ధోనీ, యువీ, జహీర్, భజ్జీ. గంగూలీ, ధోనీ, కోహ్లితో పాటు మాజీ కోచ్‌లు జాన్ రైట్, గ్యారీ కిర్‌స్టన్, అనిల్‌కుంబ్లే కూడా కీలకపాత్ర పోషించారు.

# పీఎన్‌బీకి గుడ్‌బై

## బ్రాండ్ అంబాసిడర్ కోహ్లీ సంచలన నిర్ణయం..



న్యూఢిల్లీ : రూ.11,400 కోట్ల మేర కుంభకోణం జరిగిందంటూ వెల్లడించిన నాటినుంచి పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)కి కష్టాలు మొదలయ్యాయి. ఇటీవలే సీబీఐ అధికారులు పీఎన్బీ బ్రాడీహౌస్ బ్రాంచి జీఎంను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బ్యాంకు బ్రాండ్ అంబాసిడర్ విరాట్ కోహ్లీ సైతం పీఎన్‌బీతో తెగతెంపులు చేసుకోనున్నట్టు సమాచారం. పీఎన్‌బీ హోదాకి మరింత వన్నె తీసుకొచ్చే విధంగా టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ 2016లో బ్రాండ్ అంబాసిడర్ బాధ్యతలు భుజానికెత్తుకున్నాడు. మొండి బకాయిలతో కొట్టుమిట్టాడుతున్న ఈ బ్యాంకులో... కొత్త వినియోగదారులు ఖాతాలు తెరవాలంటూ ప్రమోట్ చేశాడు. ఇదే బ్యాంకులో కోహ్లీ 16 ఏట నుంచే బ్యాంకు ఖాతా ఉండడం విశేషం.

అయితే తాజాగా వెలుగు చూసిన కుంభకోణం వల్ల బ్యాంకుకు చెడ్డపేరు రావడంతో.. పంజాబ్ నేషనల్ బ్యాంకుకు గుడ్‌బై చెప్పనున్నట్టు సమాచారం. తాజా పరిస్థితుల నేపథ్యంలో విరాట్ కోహ్లీ స్థానంలో ఎవరున్నా అదే పనిచేస్తారని... ప్రతికూలత ఉన్న బ్రాండును ఎవరు మాత్రం ఇష్టపడతారంటూ వార్తలు వెలువడుతున్నాయి. ఈ మేరకు కోహ్లీ సన్నిహితులను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, ఆయన కుటుంబ సభ్యులు రూ.11 వేల కోట్ల మేర పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసగించి విదేశాలకు ఉడాయించిన సంగతి తెలిసిందే.

### లాభాలతో ముగిసిన

# స్టాక్‌మార్కెట్లు

ముంబయి: నేడు స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. వరుసగా మూడు రోజుల పాటు నష్టాలను చవిచూసిన మార్కెట్లు ఈరోజు లాభాల బాటపట్టాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 141.27 పాయింట్లు లాభపడి 33844.86 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 37.05 పాయింట్ల లాభంతో 10,397.45 పాయింట్లకు చేరింది. డాలరుతో రూపాయి మారకం విలువ నిన్న రూ.64.88తో మూడు నెలల కనిష్ఠానికి చేరిన సంగతి తెలిసిందే. ఈరోజు మరింతగా పడిపోయి రూ.64.79 వద్ద ట్రేడవుతోంది.

నేటి ట్రేడింగ్‌లో హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, టీసీఎస్, ఐటీసీ, ఓఎన్‌జీసీ తదితర కంపెనీల షేర్లు లాభపడ్డాయి. సన్ ఫార్మా, హిండాల్కో, బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టాటా స్టీల్ తదితర కంపెనీల షేర్లు నష్టాలపాలయ్యాయి.

## డోకలాంలో అలాంటిదేమీ లేదు

### ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్



న్యూఢిల్లీ : భారత్-చైనా సరిహద్దుల్లోని డోకలాంలో పరిస్థితి సక్రమంగానే ఉందని భారత ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాటాడుతూ ప్రస్తుతం డోకలాంలో పరిస్థి తి బాగుందన్నారు. ఆందోళన చెందవలసిన అవసరం ఏదీ లేదన్నారు. గత ఏడాది సిక్కిం సమీపంలోని డోకలాంలో 73 రోజుల పాటు భారత్-చైనా సైన్యాల మధ్య ప్రతిష్టంభన ఏర్పడిన సంగతి తెలిసిందే. చైనా సైన్యం ఈ ప్రాంతంలో రోడ్డు నిర్మించేందుకు ప్రయత్నించింది. దీనిని భారత సైన్యం విజయవంతంగా అడ్డుకుంది.

## హిందూయేతర ఉద్యోగుల్ని తొలగించొద్దు

హైదరాబాద్: తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూయేతరులను ఉద్యోగాల నుంచి తొలగించవద్దని తితిదేకు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు అన్యమతస్థులను ఉద్యోగాల్లో కొనసాగించాలని సూచించింది. తితిదే సంజాయిషీ నోటీసులకు వివరణ ఇవ్వాలని ఉద్యోగులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ సంజాయిషీ నోటీసుల చట్టబద్ధతను తర్వాత పరిశీలిస్తామని హైకోర్టు స్పష్టంచేసింది.

# వైకాపాతో పొత్తు కుదరదు



అమరావతి : అధికార, మిత్ర పక్షాల మధ్య వైకాపా అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వల్లభనేని సాయిప్రసాద్‌ను మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కామినేని శ్రీనివాస్ అభినందించారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంపై ఆఖరి అస్త్రంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతామని మంత్రి పుల్లారావు చెప్పారు. అయినా అలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకపోవచ్చన్నారు. రాష్ట్రంలో వైకాపాతో కలిసి పోటీ చేసే అవకాశం లేదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీనివాస్ తేల్చి చెప్పారు. అవినీతి పార్టీతో కలిసి పనిచేసే ప్రసక్తే లేదన్నారు. అలాంటి వారిని భాజపా దగ్గరకు తీసుకోదన్నారు. కేంద్రం ఆదేశిస్తే ఒక్క క్షణం కూడా తాను మంత్రి పదవిలో కొనసాగనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో భాజపా, వైకాపాలు కలుస్తాయంటూ వస్తోన్న ఆరోపణల నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఎయిమ్స్ నిర్మాణానికి దశలవారీగా నిధులు ఇస్తున్నామని మంత్రి చెప్పారు. పనులు వేగంగా సాగుతున్నాయన్నారు.

# ఉత్తమ విద్యార్థులుగా రాణించాలి

### ఆకట్టుకున్న డివైన్‌టచ్ ప్లే స్కూల్ విద్యార్థుల నృత్యాలు

### ముఖ్య అతిథి ఏయూ వీసీ ఉమామహేశ్వరరావు



విశాఖపట్నం : విద్యార్థులు బాగా చదువుకుని ఉత్తమ విద్యార్థులుగా రాణించి జన్మభూమికి, గురువులకు మంచిపేరు ప్రఖ్యాతులు తేవాలని ఆంధ్ర విశ్వ కళాపరిషత్ రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు సూచించారు. బుధవారం స్థానిక వుడా చిల్డ్రన్ ఎరినా థియేటర్‌లో డివైన్‌టచ్ ప్లే స్కూల్ ఏడవ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఉత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత మీకుఉందని విద్యార్థులకు హితవు పలికారు. డివైన్‌టచ్ ప్లే స్కూల్ విద్యార్థుల కోసం పాఠశాల యాజమాన్యం, సిబ్బంది నిర్వహిస్తున్న కార్యక్రమా లను ప్రశంసించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన అసిస్టెంట్ పోలీసు కమిషనర్ ట్రాఫిక్ నార్త్ కింజరాపు ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకుని సంస్కారవంతులుగా ఎదగాలని అన్నారు. మీ ఉన్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ నేహాదాస్ మాట్లాడుతూ ఉత్తమ విలువలతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. పాఠశాల ఏడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులచే ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక నృత్యాంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షుడు సాంబదాస్, డివైన్‌టచ్ ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ నేహాదాస్, ఇస్కాన్ పిఆర్‌ఓ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, డివైన్‌టచ్ ప్లే స్కూల్ ఉపాధ్యాయినిలు, సిబ్బంది, నగరానికి చెందిన ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# రెండు కార్లు ఢీ... 9 మంది మృతి







వనపర్తి: జిల్లాలోని కొత్తకోట మండలంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కనిమెట్ట వద్ద రెండు కార్లు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది దుర్మరణం చెందారు.

మృతులు హైదరాబాద్‌కు చెందినవారుగా గుర్తించారు. హైదరాబాద్ నుంచి కర్నూలు వైపు వెళుతున్న ఓ క్విడ్.. కారును ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు.

అందులో ఇద్దరు చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. రెండు కార్లలో మొత్తం 11 మంది ప్రయాణిస్తున్నారు. వారంతా ఓ శుభకార్యానికి వెళుతున్నట్లుగా తెలియవచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ప్రపంచ దేశాలలో గీతం విద్యార్థుల ప్రతిభ

## టెక్సాస్ 'వర్సిటీ ప్రొఫెసర్‌కు సన్మానం



సాగర్‌నగర్ : ప్రపంచ దేశాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ గీతం ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలుపుతున్నారని గీతం అధ్యక్షుడు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి పేర్కొన్నారు. గీతం నుంచి సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి యూనివర్సిటి ఆఫ్ టెక్సాస్ అర్లింగ్‌టన్‌లో సివిల్ ఇంజనీరింగ్ రీసెర్చి విభాగానికి అసోసియేట్ డీన్‌గా వ్యవహరిస్తున్న పూర్వ విద్యార్థి డాక్టర్ ఆనంద్ జె.పుప్పాలను బుధవారం డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి సన్మానించారు.

ప్రపంచంలోని వివిధ దేశాలలో గీతం పూర్వ విద్యార్థి సంఘాలు రీ యూనియన్ పేరిట ఈ ఏడాది మే నెలలో అమెరికాలో అంతర్జాతీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. డాక్టర్ ఆనంద్ జె.పుప్పాల మాట్లాడుతూ అమెరికాలోని అధికశాతం విశ్వవిద్యాలయాలలో గీతం విద్యార్థులు ఉన్నారని అలాగే ఉద్యోగ అవకాశాలను సైతం చేజిక్కించుకుంటున్నారని వెల్లడించారు. టెక్సాస్ విశ్వవిద్యాలయంతో గీతం ప్రొఫెసర్‌లకు పరస్పర సహకారం అందించడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంఓ గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు, ప్రొవైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ కె.పి.కిషన్, మానవ వనరుల విభాగం డైరక్టర్ ఎస్.సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### కర్ణాటక సాంస్కృతికోత్సవానికి ఎంపికైన

# ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులు

- మణిపురి, నేపాలి, జానపద నృత్యాలలో నిష్ణాతులు
- రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పేరు ప్రఖ్యాతులు
- ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఇన్నరెడ్డి



విశాఖ సిటీః కర్ణాటక రాష్ట్రంలోని కడూరులో మార్చి ఒకటి నుంచి రెండు రోజుల పాటు 'నటనం బాల నాట్య కేంద్రం' సంస్థ నిర్వహిస్తున్న ఇంటర్ స్టేట్ కల్చరల్ ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రాంనకు సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులు హాజరవుతున్నారని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఇన్నరెడ్డి పేర్కొన్నారు.

విశాఖ జిల్లా నుంచి రాష్ట్ర జట్టుగా హాజరవుతున్న ఆరుగురుసభ్యుల కళాబృందంలో నలుగురు ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులుండడం ఆనందంగా ఉందన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన "ఇంటర్నేషనల్ ఫోక్‌లెర్ పెస్టివల్ - 2017"లో పాల్గొన్న ఆర్‌హెచ్ టీనా, జి. డింపుల్, పి. రుపా తనిష్కా, వి. నైనితలు ఈ కల్చరల్ ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రాంలో స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్‌కు చెందిన ఆర్. నాగరాజ్ పట్నాయక్ నృత్య రీతులను సమకూర్చిన తెలుగు జానపద బృంద నృత్యాలు, మణిపురి, నేపాలీ జానపద నృత్యాలను ప్రదర్శిస్తారని ఇన్నారెడ్డి తెలిపారు.

రాష్ట్ర, జాతీయ స్థాయి సాంస్కృతిక ఉత్సవాల్లో కూడా ఉత్సాహంగా పాల్గొని జిల్లాకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకువస్తున్న టీనా, రూపా, నైనిత, డింపుల్‌లకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సైతం పలుమార్లు అభినందించారని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఇన్నరెడ్డి తెలిపారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

## విజయభాను సంపాదకీయం

# మానవత్వానిదే పైచేయి

కన్నీళ్ళకు, కడుపు కోతకు మతం లేదు. మారణ హోమానికి బలైన కుటుంబాల వారంతా రోదించారు. సమావేశం చివరలో, వేదికపై నుంచి చేసిన విజ్ఞప్తి మేరకు, హిందువులు అల్లాహో అక్బర్ అని నినదించారు. ముస్లింలు హరహర మహాదేవ అంటూ గొంతు కలిపారు. ఆ రెండు నినాదాలతో వారికి మతం కాదు, సహృద్భావం ధ్వనించింది. హంతకులకు మతం లేదు, ఆ మారణహోమంలో ఎవరు ఎవరిని హతమార్చారో తెలువదు. కానీ అమాయకులు పోలీసు కేసులతో సతమతమవుతున్నారు. పోలీసు కేసులను ఉపసంహరించుకోవాలని ఇరు వర్గాల వారు నిర్ణయానికి వచ్చారు. కన్నీటి ధారలకు కత్తులు వంగిపోయాయి. మత కక్షలను క్షమాభిక్ష రూపుమాపింది. మతరాజకీయం మీద మానవత్వానిదే పైచేయి అయింది. దేశమంతా విద్వేష దాడులు సాగుతున్న వేళ పశ్చిమ ఉత్తర్రపదేశ్‌లోని ముజఫర్‌నగర్ ప్రాంతవాసులు సౌహార్ద్ర సందేశాన్ని వినిపించారు. ద్వేషం వల్ల సాధించేదేమీ లేదని, సౌభ్రాతృత్వమే బతుకుకు భరోసా ఇస్తుందని చాటిచెప్పారు. ఒకప్పుడు ముజఫర్‌నగర్ అంటేనే మత కలహాలకు మారుపేరుగా వినిపించేది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కాలంలో- 2013 ఆగస్టు- సెప్టెంబరులలో భారీఎత్తున మతకలహాలు చెలరేగాయి. ఇరు మతాలకు చెందిన 62 మంది ఆ కలహాలలో బలయ్యారు. మరో 93 మంది గాయపడ్డారు. యాభైవేల మంది నిర్వాసితులయ్యారు. నిన్నమొన్నటివరకు ఒక సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న ప్రాంతం మీదుగా మరో వర్గం వారు వెళ్ళాలంటే భయపడే పరిస్థితి ఉం డేది. ఈ భయానక పరిస్థితులలో కొందరు ధైర్యం చేసి మరో వర్గం నివసించే ప్రాంతానికి వెళ్ళి స్నేహం హస్తం చాపారు. కానీ మైత్రి నెలకొనడం అంత సులభం కాదు. ఇరు వర్గాలలో గాయా లు ఇంకా మానిపోలేదు. అయినా సరే కొందరు పెద్దలు అనేక రాయబారాలు సాగించారు. చివరికి రెండు వర్గాలలోనూ ఆత్మపరిశీలన మొదలైంది. శాంతి చర్చలు సాగే కొద్దీ ఒక్కో అడుగు ముందుకు పడ్డది. ఒకటి రెండు మహా పంచాయతీలలో కొంత మార్పు కనిపించింది. చివరికి నిర్వాసిత ముస్లింలు ఉంటున్న బారా బస్తీలో ఈ నెల నాలుగవ తేదీన జరిగిన మూడవ పంచాయితీతో ముడిపడ్డది. ముజఫర్‌నగర్ బాధితులు దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయాన్ని లిఖించారు. మహా పంచాయతీ వేదిక మీదికి వచ్చిన ఒక జాట్ పెద్ద ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ, దాడులు జరిగినందుకు తమ వర్గాన్ని క్షమించవలసిందిగా అర్థించాడు. అల్లర్లకు మూల కారణాలను ఆయన వివరించాడు. ఒక జాట్ కులస్తుడి తలను బండతో పగుల కొడుతున్న వీడియో మొబైల్ ఫోన్స్ ద్వారా వ్యాపించిందని, అదే తమ కులస్తులను రెచ్చగొట్టిందని ఆయన బాధపడ్డాడు. ఆ వీడియో చిత్రీకరణ అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ శిబిరంలో జరిగిందని కూడా ఆయన వెల్లడించాడు. ఆ తరువాత ఒక ముస్లిం పెద్ద వేదిక మీదికి వచ్చి దాడులు సాగించినందుకు తమ వర్గాన్ని క్షమించవలసిందిగా చేతులు జోడించి కోరాడు. ఒక ముస్లిం పాత్రికేయుడిని హతమార్చినట్టు పుకా రు వ్యాపించడం వల్ల కొందరు యువకులు రెచ్చిపోయారని ఆయన వివరించాడు. కుత్బా గ్రామంలో ముస్లింలపై జాట్లు దాడులు సాగించారు. కాక్రా గ్రామంలోని జాట్లపై పొరుగు గ్రామమైన పూర్ బాల్యన్ గ్రామ ముస్లింలు దాడులు చేశారు. వేదిక ముందు రెండు వర్గాలకు చెందిన బాధిత కుటుంబాలున్నాయి. బిడ్డలను పోగొట్టుకున్న తల్లులు రెం డు మతాలలోనూ ఉన్నారు. ఇక్కడ ఎవరూ నేరస్తు లు కారు, అందరూ బాధితులే! వ్యవసాయరంగం సంక్షోభంలో పడ్డప్పుడు, తికాయత్ నాయకత్వంలో సాగిన రైతు ఉద్యమానికి మతం రంగులేదు.

# అనకాపల్లిలో దొంగలు హల్‌చల్

## సుమారు 6 లక్షల రూపాయలు విలువైన నగదు అపహరణ

అనకాపల్లి : పట్టణంలో జగన్నాథధయటర సమీపంలో పెతకంశెట్టి శివ వెంకట సత్య నారాయణ (ఎల్.ఐ.సి) శివ ఇంట్లో బుధవారం రాత్రి బారీ చోరి జరిగింది. సుమారు 10 తులాల బంగారం 2 లక్షల క్యాష్, నాలుగు కేజీల 4 కేజీల వెండి వస్తువులు దొంగలు తస్కరించారు. బాధితులు కధనం ప్రకారం శివ హైదరాబాద్ మెడికల్ చెకప్‌కు కుటుంబ సభ్యులతో ఈనెల 18 వ తేదీన ఆదివారం వెళ్లారు. బుధవారం ఉదయం తిరుగు ప్రయాణంలో ట్రైన్‌లో తుని వరకు వస్తుండగా, దొంగతనం జరిగిన, మేడపై సూరిశెట్టి గంగాధర్ అనే వ్యక్తి అద్దెకు ఉంటున్నాడు. బుధవారం ఉదయం మేడపైకి తన గదిలోకి వెళ్తుండగా, కిందగదిలో తలుపులు తెరిచి ఉండడంతో శివ క్యాంపు నుంచి వచ్చేసారెమో అనుకుని పిలుస్తున్నారు. అప్పటికే ఇంట్లో



సామాన్లు చిందరవందరంగా ఉండడం తలుపులు గొండాం, గెడలు విరగ్గొట్టి ఉండటంతో శివకు ఈ సమాచారం అందించారు. దొంగతనం జరిగిందని కుటుంబ సభ్యులుకు తెలియపరిచారు. అందరు వచ్చి పరిశీలించి దొంగతనం జరిగిందని నిర్దారించుకుని పోలీసులకు ఫిర్యాదు చేసారు. స్దానిక క్రైం సిసిఎస్ డిఎస్పీ ఎలియాసాగర్, క్రైం ఎస్సై సూర్యప్రకాష్, సిబ్బంది నాగేశ్వరారవు, శంకర్ ఉమ రామకృష్ణలు, దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఇటీవలే జరిగిన వరుసుగా జరుగుతున్న దొంగతనాల తీరు మాదిరిగా ఉందని, వారు నిర్దారించారు. అంతకు మునుపు పట్టణ సిఐ వై. మురళీ వచ్చి దొంగతనం జరిగిని తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పీ ఎలియాసాగర్ తెలిపారు.



# మహారాజా ఫార్మశీ కళాశాల పోస్టర్ ప్రదర్శనలో విజేతలు

విజయనగరం: స్థానిక మహారాజా ఫార్మశీ కళాశాల(పూల్‌బాగ్) మొదటి సంవత్సరం విద్యార్థినిలు పోష్టర్స్‌ప్రదర్శనలో ప్రధమ బహుమతి సాధించారు. విశాఖ జిల్లా తగరపువలస అవంతి కాలేజీ ఆప్ ఫార్మసీ కళాశాలలో జరిగిన పోటీల్లో విజయనగరం ఫార్మసీ విద్యార్థినులు అశ్విత, కుసుమ, రాణి ఈ పోష్టర్ ప్రదర్శన పోటీల్లో తమ సత్తా చాటారు. సాక్షిగుప్త, గణేష్, కావ్యశ్రీల సహకారంతో వీరు పోటీల్లో నెగ్గారని కళాశాల ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంటె బి.ఆర్.కె.రాజు, అధ్యాపకులు, విద్యార్థినీవిద్యార్థులు విజేతలను అభినందించారు.




# ప్రజాకవి 'మిట్టపల్లి'కి విశాఖలో ఘన సన్మానం




విశాఖపట్నం: విశాఖకు చెందిన బివికె లా ఛాంబర్స్ ఆధ్వర్యంలో ప్రసిద్ధ ప్రజాకవి నాయకులు, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్‌కి ప్రముఖ హోటల్‌లో ఘనంగా సన్మానం జరిగింది. ఇదే వేదికపై ఇటీవల విశాఖపట్నం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియామకం పొందిన న్యాయవాది కొక్కిరి గడ్డ విజయబాబు, విజయనగరం జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూట్ కోలవంటి పృధ్వీరాజ్‌లకు సన్మానం జరిగింద.ఇ ఈ కార్యక్రమానికి బివికె లా ఛాంబర్స్ న్యాయవాది, సంఘ సేవకులు బైపా అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు. విశాఖ న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎండి ఫసీయుద్దీన్, పారా సత్యన్నారాయణ, బోసుబాబు, కదిరి రాము, సుబ్బారావు, కోటేశ్వరరావు, సుమన్, చిన్నారావు, శ్యాంబాబు, సురేష్ కుమార్, రామకృష్ణ, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాకవి సురేందర్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు ఊపిరిపోసేది పాటలు, కవిత్వాలు, రచనలు అని పేర్కొన్నారు. సాహిత్యాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రజలందరిపైన ఉందన్నారు.

## సమకవి సమయం

# 'సర్కార్ ఉద్యోగి'

తాళం వేయు -తాళం వేయు
సర్కార్ కొలువు వస్తే;
కళ్లు నెత్తిమీదకి పోతాయి
తాళం వేసి గొళ్లెం మర్చిపోతారు
ఐదో తరగతి సర్టిఫికెట్‌లో
తండ్రి పేరు గంగారావు ఉంటే;
పదో తరగతి సర్టిఫికెట్‌లో
తండ్రి పేరు భుజంగరావు రాస్తే;
విద్యా శాఖ సర్కార్ ఉద్యోగి... ॥తాళం॥
బైక్ పోయిందని పోలీస్ రిపోర్టు యిస్తే;
మళ్లీ వెళ్లి బైక్ విషయం ఆరాతీస్తే
ఏమయ్యా! బైక్ దొరికిందా! అని తిరిగి అడిగే
పోలీస్‌శాఖ సర్కార్ ఉద్యోగి... ॥తాళం॥
రేషన్‌కార్డుపై ఫోటోలు ఉంటే;
నెట్‌లో చూస్తే ఫోటోలు కన్పించవు
సివిల్ సప్లయ్ సర్కార్ ఉద్యోగి... ॥తాళం॥
అచ్చు వేసే పుస్తకం రిజిస్ట్రేషన్ చెయ్యిస్తే;
పది సం॥రాల తరువాత కాపీ అడిగితే;
కన్పించుట లేదని చెప్పే;
సెంట్రల్ లైబ్రరీ సర్కార్ ఉద్యోగి... ॥తాళం॥
ఓ నిరుద్యోగి ముందు సం॥రము రెన్యువల్ చేయిస్తే;
వెనుక సం॥రము రెన్యువల్ కెళ్తే;
కార్డు డెత్ ఐయ్యిందని చెప్పే;
ఎంప్లాయిమెంట్ సర్కార్ ఉద్యోగి... ॥తాళం॥
సార్! బరంపురం వరకు వస్తున్నా! అంటే;
ఇన్నె! నెంబరు బర్తులో ఎక్కిపో! చెప్పె;
రైల్వే టి.టి. సర్కార్ ఉద్యోగి... ॥తాళం॥
వృత్తిలో లొసుగులు - తెల్సుకొని,
మూటలు-మూటలు కట్టుకుంటున్నారు
అవి వారి ముసుగులు అని తెలుసుకొరా!... ॥తాళం॥

... కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 7702977293

# పంచాంగం

| మాసం : ఫాల్గుణ ; తిథి: సప్తమి రా.11.58; భరణి ఉ.11.37; రా.వ.11.04ల 12.36. | గురువారం 22-02-2018 |
|---|---|

a **మేషం** : కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. b **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుం బీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహిం చండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. C **మిథునం** : కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిదని గమనించండి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరిచయాలు విస్త రిస్తాయి. d **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూర గాయల వ్యాపారస్తులుకు లాభదాయకం. f **కన్య** : లిటిగేషన్ వ్యవహా రాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కాన వస్తుంది. బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి. g **తుల** : కందులు, ఎండుమిర్చి, స్టాకిస్టులు, వ్యాపారస్తులు సంతృప్తి కానవస్తుంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. రచయితలకు, పత్రికా రంగంలో వారికి కీర్తి, గౌరవాలు పెరుగుతాయి. h **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు అనుకూలిస్తాయి. i **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. మార్కెటింగ్ రంగాల్లో వారికి, పత్రికా, ప్రైవేటు సంస్థల్లో వారికి మార్పులు అనుకూలిస్తాయి. ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. j**మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగిస్తుంది. స్త్రీలు ప్రముఖుల సిఫార్సుతో దైవ దర్శనాలను త్వరగా ముగించుకుంటారు.నిరుద్యోగులు భవిష్యత్ గురించి పథకాలు వేసిన సత్ఫలితాలు పొందుతారు. ఖర్చులు అధిక మవు తాయి. k **కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చేపట్టిన పనులు మంద కొడిగా సాగుతాయి. ప్రముఖులను కలుసుకొని బహుతమతులు అందజేస్తారు. రావలసిన డబ్బు చేతికి అందడం వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఉండదు. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. L **మీనం** : ఆర్థిక విష యాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధికా రులతో అవగాహన కుదరదు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు ఒడిదు డుకులు తప్పవు. కొంత మంది మీ సహాయం పొంది మిమ్మల్ని తక్కువ అంచనా వేయటం వల్ల ఆందోళనకు గురవుతారు.

# సాయిబాబా చిన్న కథలు



### ఎవరికి స్వర్గాధికారం?

మీకు కూడా స్వర్గప్రవేశాధికారం లేదు" అన్నాడు.

మూడవ వ్యక్తి ఒక రైతు. అతను "అయ్యా! నాకు రెండెకరాల భూమి వున్నది. ఒక చిన్న గుడిసెను వేసుకుని జీవిస్తున్నాను. పొలం సాగుచేసుకుని ఉన్నదాంట్లో ఆ దారిన వచ్చే పోయే బాటసారులను ఆదరించి, వారికింత పెట్టి నేను తింటూ కాలం గడిపాను. ఇంతకన్న నేనేమీ చేయలేదు." అన్నాడు. ద్వారపాలకుడు "అయ్యా! ఉన్నదానిలో కొంత త్యాగం చేసి జీవితం గడిపావు. నీకు స్వర్గప్రవేశం కలిగిస్తున్నాను" అని అంటూ ద్వారం తెరిచాడు.

త్యాగం చేసిన వారికే స్వర్గ నివాస యోగం పడుతుందని తెలుసుకోవాలి.

### నిజమైన స్నేహితుడెవరు?

డామన్, పితియన్ ఇటలీ దేశానికి చెందిన వారు. ప్రాణమిత్రులు. ఒకానొక సమయంలో పితియన్ ఒక అపవాదుకు గురి అయి రాజద్రోహి అని నిర్ణయింపబడ్డాడు. ఆ నేరానికి మరణశిక్ష విధించాడు సిరక్యూన్ మహారాజు. పితియన్ మిత్రుడు జామన్ మహారాజును సమీపించి ఈ విధంగా ప్రార్థించాడు. "మహారాజా! పితియన్‌కు మరణ శిక్షను అమలు పరచడానికి ఒక నెల గడువు ఉన్నది. అతనిని ఒకసారి అతని భావ్య పిల్లలను చూచి రావడానికి అనుమతి ఇవ్వండి". రాజు ఆ విన్నపమును ఒప్పుకుని "నీ మిత్రునికి తాత్కాలికంగా విడుదల ఇస్తాను.అయితే ఒక షరతును పాటించాలి. పితియన్ విడుదలతో పాటు నీకు కారాగార శిక్ష విధింపబడుతుంది. అతడు తిరిగి వచ్చేంత వరకు నీవు జైలులో వుండాలి. అనుకున్న ప్రకారం నీ మిత్రుడు సకాలంలో తిరిగి రానియెడల నీవు మరణదండన స్వీకరించాలి". అన్నాడు. డామన్ ఏమాత్రం సంకోచించక వెంటనే ఆ షరతుకు ఒప్పుకున్నాడు. పితియన్ తన కుటుంబ సభ్యులను చూచిరావడానికి తన ఊరికి వెళ్లాడు.

మరణ శిక్ష అమలు పరచడానికి ఒక రోజే గడువు. పితియన్ తనమాట నిలబెట్టుకుంటాడా? లేదా! అతడు రానియెడల ఏమి జరుగుతుంతో గనమించడానికి జైలు వద్ద జనము కుతూహలంగా గుమికూడారు. ఆనాటి సాయంత్రము కూడా పితియన్ రాలేదు. అందరిలో ఆందోళన పెరిగింది. కాని డామన్ తాను మరణ దండన స్వీకరించడానికి సంతోషంగా సంసిద్ధంగా వున్నాడు. అర్థరాత్రి పితియన్ పరుగు పరుగున జైలుకు చేరుకున్నాడు. తన మిత్రుడు మరణానికి గురికాకుండా తప్పించగలిగాడు. తెల్లవారుగానే మహారాజు జైలు వద్ద డామన్, పితియన్ ఇరువురు సిద్ధంగా ఉండడం చూచి ఆశ్చర్యపడ్డాడు.

...సశేషం

# సంకీర్తన

